
నల్లగొండ
# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 31, డిసెంబర్ 2025 | 16 పేజీలు



# యాదాద్రి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**ఈ వేడుకలకు ప్రముఖులు పాల్గొన్నారు**

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 30,ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరి లక్ష్మి నర్సింహ స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి అంగరంగ వైభవంగా



- భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు
- ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు
- శివుడు అమృతం, హాలాహలం మింగిన రోజు ఉపవాస దీక్షలను ఆచరించిన భక్తులు
- అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న ముక్కోటి ఏకాదశి




## ఆలయాలకు... పోటెత్తిన భక్తులు

2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. తెల్లవారుజామున నుండే భక్తులు ఆలయాలకు రావడం మొదలుపెట్టారు. శ్రీ కోదండ రామస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా, శివాలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. ఆలయాల వద్ద దర్శనం కోసం బారులు తీరారు. ఆలయాల కమిటీల సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మఠంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి, నల్లగొండ జిల్లాలోని పలు లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కోదండ రామస్వామి తదితర దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం జరిగింది. భక్తులు వేకువజామున

# వికాసం లేనట్లేనా!



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆశించిన స్థాయిలో అమలుకాకపోవడం గమనార్హం. పథకం ప్రారంభమై ఆరు నెలలు దాటుతున్నప్పటికీ, ఇప్పటివరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఈ పథకం కింద మొత్తం 1,78ఖ060 (1లక్ష78వేల60) దరఖాస్తులు

- రాజీవ్ యువ వికాసం అమలుపై కమ్ముకున్న నీలి నీడలు
- 6 నెలలు గడుస్తున్న అందని మంజూరు పత్రాలు
- ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల నుంచి 17 8060 దరఖాస్తులు

2 లో..



2 లో..

**జిల్లాలో 62887 మంది రైతుల నుండి 3 లక్షల 27,579.280**

# మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం సేకరణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో 62887 మంది రైతుల నుండి 3 లక్షల 27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 2025 26 ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణకు గాను సూర్యపేట జిల్లా వ్యాప్తంగా ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ,మెప్మా, ఏఫ్ పీఓల ఆధ్వర్యంలో 348 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని , జిల్లా వ్యాప్తంగా 62,887 మందిరైతుల ద్వారా 2 లక్షల 27,320.560 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, లక్ష 258.720 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం కలిపి మూడు లక్షల 27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇందుకుగాను రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కింద 782.59 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని, అలాగే బోనస్ కింద మరో 113.65 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసినందుకు గాను ఆయన సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది,ఎస్ హెచ్ జి,మెప్మా ,పి ఏ సి ఎస్ సిబ్బందిని అభినందించారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

(మొదటి పేజీ తరువాయి..)

సంవత్సరానికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అని లేదా ముక్కోటి ఏకాదశి అని అంటారు. సూర్యుడు ధనస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. వైకుంఠ వాకిళ్లు తెచ్చుకొని ఉంటాయి. వైష్ణవ ఆలయాలలో ఉత్తర ద్వారం దగ్గర భక్తులు భగవంతుడి దర్శనం కోసం నిలబడ్డారు. శ్రీమహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిచ్చాడు. అందుకే ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకోవడంతో ముక్కోటి ఏకాదశిగా పేర్కొన్నారు. ఏకాదశి రోజే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. శివుడు హాలాహలం మింగిన రోజు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునుడికి ముక్కోటి ఏకాదశి రోజున ఉపదేశించారని చెప్తుంటారు. వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రసంగాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగరణ చేశారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువు నుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడుని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలను భరించలేక దేవతలు విష్ణువు ను శరణు వేడారు. శ్రీ మహావిష్ణువు ముర అనే రాక్షసుడుతో తలపడి సంవరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదిరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చివేసింది. దీంతో విష్ణువు సంతోషించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఏకాదశి రోజు ఉపవాసము ఉన్నవారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్నవారికి వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరం ఇచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజున ముర బియ్యం లో దాక్కుంటాడని ఈ నేపథ్యంలో బియ్యంతో చేసిన ఏ పదార్థము తినకుండా ఉండాలని అంటారు. ఏకాదశి రోజున ఉపవాసం ఉంటే మిగిలిన 23 ఏకాదశి లు ఉపవాసము ఉన్నట్లుగా భావించవచ్చని విష్ణ పురాణము పేర్కొన్నది. ఏకాదశి రోజున నిష్ట నియమాలతో వ్రతాలను ఆచరిస్తే మరో జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. ఉదయాన్నే తలంటు స్నానాలను ఆచరించి గృహాలను శుభ్రం చేసుకుని గడపకు పసుపు కుంకుమలు తోరణాలు ముగ్గులతో అలంకరించుకున్నారు. పూజా మందిరంలోని విష్ణుమూర్తి పటాలకు పసుపు కుంకుమ చందనము తదితర సుగంధ ద్రవ్యాలతో అలంకరించారు. ఓం నమో నారాయణాయ అనే మంత్రాన్ని 108 సార్లు జపించారు. అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని నమ్మకం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ గ్రామాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ధనుర్మాస వేడుకలు ఆలయాల్లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. రోజుకో తిరుప్పావై పాశరం చదువుతున్నారు. గోదాదేవి అమ్మవారికి వస్త్రాలు, పసుపు కుంకుమ, గాజులు సమర్పించారు. మంగళ హారతులతో నీరాజనం పలికారు. ఆలయాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.

## యాదగిరిగుట్ట దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

జరిగాయి.ఉదయం 5.30 ని. లకు స్వామి వారు భక్తులకు ఉత్తరం ద్వారంనుంచి దర్శనం ఇచ్చారు. తదుపరి స్వామి వారికి వేద పండితులు వేదమంత్రోత్యం జరిపారు. అనంతరం స్వామి వారికి ఆల్వార్ సేవలతో పాటు,కైనకర్యాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.అందులో భాగంగా దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య పాల్గొన్నారు.అనంతరం ఆలయంలో ప్రతిష్టామూర్తులను దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేయాగ ఆలయ అధికారులు లడ్డుప్రసాదం స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

## నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 లోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజల దరఖాస్తులను అనవసరంగా తిరస్కరించ వద్దుభూ సర్వే పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భూ సర్వే పనులపై మండలాల వారీగా సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..!!భూ సేకరణ పూర్తి చేయడంలో సర్వే శాఖ కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్ని సైతం సర్వే సరిగ్గా చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. మండలాల వారీగా సర్వేయర్ పని తీరుపై సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి రెగ్యులర్ గా రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అందించిన దరఖాస్తులలో అధికంగా తిరస్కరించడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దరఖాస్తులను తిరస్కరించే సమయంలో తప్పనిసరిగా కారణాలు ఉండాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్వేకు సంబంధించి మండలాలకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న, చిన్న కారణాలకు ప్రజలు అందించిన దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల్లో పెండింగ్ ఉన్న భూ సర్వే పనులు జనవరి 15 వరకు నిబంధనల వరకు ప్రకారం పూర్తి చేయాలని, ప్రస్తుతం భూ భారతిలో ఉన్న ప్రభుత్వ భూమి ఫీల్డ్ పొజిషన్ డి మార్క్ చేసి ఎంత అందుబాటులో ఉందో వివరాలు కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో ప్రభుత్వ భూమి అధికంగా ఉన్న 5!! సర్వే నెంబర్లను తీసుకొని డి మార్క్ చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి పరిధి, విస్తీర్ణం, ఆక్రమణలకు గురైన భూమి, ఎంత ఆక్రమణకు గురైంది వాటి వివరాలతో!! జనవరి లోగా సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.!!

## వికాసం లేనట్లేనా...!

(మొదటి పేజీ తరువాయి..)

దాఖలైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, దరఖాస్తుల పరిశీలన, ఫీల్డ్ వెరిఫికేషన్, బ్యాంకు లింకేజ్ వంటి ప్రక్రియలు నత్తనడకన సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే నల్గొండ జిల్లాలో 79052 దరఖాస్తుల రాగా అందులో 50 వేల లోపు 1485 దరఖాస్తులు ,50 వేల పైన 2264 దరఖాస్తులు,లక్ష పైనుంచి 2 లక్షల లోపు 9256 ధరఖాస్తులు, రెండు లక్షల పైనుంచి 3 లక్షల వరకు 66వేల 488 దరఖాస్తులు చొప్పున లబ్ధిదారుల నుంచి అధికారులకు అందాయి .అలాగే యాదాద్రి భువనగిరి జిల్లాలో 10582 యూనిట్లకు గాను 39141 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అందులో ఎస్సీ కార్పొరేషన్ కింద 3646 యూనిట్లకుగాను 10209 మంది దరఖాస్తులు చేసుకున్నారు. బీసీ కార్పొరేషన్ కింద 4294 యూనిట్లకుగాను 23578 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు .ఎస్టీ కార్పొరేషన్ కింద 1250 యూనిట్లకు గాను 2356 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. మైనార్టీ కార్పొరేషన్ కింద 1044 యూనిట్లకు గాను 2577 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. అదే సూర్యాపేట జిల్లాలో 60104 మంది లబ్ధిదారులు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తులు చేసుకున్నారు .జూన్ 9 లోపు లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు పత్రాలను అందజేయాల్సి ఉంది.

### నిరాశగా ఎదురుచూపులు

స్వయం ఉపాధితో నిలదొక్కుకోవాలనే ఆశతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంది. చిన్న వ్యాపారాలు, సేవా రంగం, తయారీ యూనిట్లు స్థాపించాలన్న కలలతో దరఖాస్తులు పెట్టిన యువత ఇప్పుడు మంజూరు పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిరాశ చెందుతోంది.

### అధికార యంత్రాంగం నిరక్ష్యమ్యా..?..

దరఖాస్తుల సంఖ్య భారీగా ఉన్నప్పటికీ, వాటి పరిష్కారంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపించిందనే విమర్శలు వస్తున్నాయి. మండల, జిల్లా స్థాయి అధికారుల మధ్య స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం, బ్యాంకుల నుంచి స్పందన ఆలస్యం కావడం వల్ల పథకం అమలుపై నీలి నీడలు కమ్ముకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### యువతలో పెరుగుతున్న అసహనం..

ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన పథకంకాగితాలకేపరిమితమవుతోందా?" అనే ప్రశ్నలు యువతలో వెల్లువెత్తుతున్నాయి. త్వరితగతిన మంజూరు పత్రాలు అందించకపోతే, ఉపాధి కల్పన లక్ష్యమే ప్రశ్నార్థకంగా మారుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం...

రాజీవ్ యువ వికాసం పథకం నిజంగా యువతకు వరంగా మారాలంటే, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, స్పష్టమైన టైమ్‌లైన్‌తో మంజూరు పత్రాలు, రుణాలు విడుదల చేయాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు. లేదంటే 'వికాసం' పేరుతో ప్రారంభమైన ఈ పథకం వికాసం లేనట్లేనా..!? అనే ప్రశ్నకే పరిమితమయ్యే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# గ్రామపంచాయతీ నిధులపై కఠిన నియంత్రణ

**సర్పంచ్,ఉప సర్పంచ్ ఇద్దరి సంతకాలు తప్పనిసరి**

**నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ కీలక నిర్ణయం**

**చెక్ పవర్ పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం**




**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీల్లో నిధుల వినియోగంలో చోటుచేసుకుంటున్న అక్రమాలు, ఏకపక్ష నిర్ణయాలు, ఆర్థిక అవకతవకలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై గ్రామపంచాయతీ ఖాతాల నుంచి జారీ చేసే ప్రతి చెక్కుపై సర్పంచ్, ఉప సర్పంచ్ ఇద్దరి సంతకాలు తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ రెండు సంతకాలు లేకుండా ఏ బ్యాంకు కూడా చెల్లింపులు చేయరాదని ఆదేశాల్లో పేర్కొంది.

### ఎందుకు ఈ నిర్ణయం?...

గతంలో గ్రామపంచాయతీల్లో సర్పంచ్ ఒక్కరేచెక్కులు జారీ చేయడం, ఉప సర్పంచ్ లేదా వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా నిధులు వినియోగించడం వంటి ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని చోట్ల అభివృద్ధి పనుల పేరుతో నిధులు దారి మళ్లిన ఘటనలు ప్రభుత్వ దృష్టికి వెళ్లాయి. ఈ నేపథ్యంలోనే సామూహిక బాధ్యత, పరస్పర నియంత్రణ విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### ఏ నిధులకు వర్తింపు?..

ఈ నిబంధనగ్రామపంచాయతీ సాధారణ నిధులు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల నిధులు, అభివృద్ధి పనుల ఖాతాలుప్రత్యేక గ్రాంట్లుఅన్నింటికీ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

### బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు...

గ్రామపంచాయతీ ఖాతాలు నిర్వహిస్తున్న బ్యాంకులకు కూడా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. సర్పంచ్, ఉప సర్పంచ్ ఇద్దరి సంతకాలు ధృవీకరించిన తర్వాతే చెక్కులకు చెల్లింపులు చేయాలని, లేదంటే బాధ్యత బ్యాంకుపై కూడా ఉంటుందని హెచ్చరించింది.అమలు బాధ్యత ఎవరిది....ఈ ఆదేశాల అమలుకుజిల్లా కలెక్టర్లుజిల్లా పంచాయతీ అధికారులు మండల స్థాయి పంచాయతీ అధికారులుప్రత్యేకంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులపై శాసన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి.గ్రామస్థాయిలో ప్రభావం... ఈ నిర్ణయంతోగ్రామపంచాయతీల్లో ఆర్థిక పారదర్శకత పెరుగుతుందని,ఉప సర్పంచ్ పాత్ర బలపడుతుందనిఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట పడుతుందని అభివృద్ధి పనుల్లో జాప్యం తగ్గుతుందనిప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రజల ఆశలు... గ్రామస్థాయిలో నిధులు నిజంగా ప్రజా ప్రయోజనాలకు వినియోగించబడాలని కోరుతున్న ప్రజలకు ఈ నిర్ణయం ఒక భరోసాగా మారిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# కన్నుల పండువగా ఉత్తర ద్వారా దర్శనం

మేళ్ళచెరువుడిసెంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవ 15వ రోజు కార్యక్రమాలలో భాగంగా ముక్కోటి ఏకాదశి సందర్భముగా గ్రామప్రజలంతా ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాలలో పాల్గొని కన్నులపండువగా ముక్కోటి ఏకాదశి ఉత్సవములు నిర్వహించుకున్నారు. అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 15వ పాశుర గానం, పఠనం, కార్యక్రమాలను ఘనంగా జరిగాయి. మేళతాళ ములతో, భజనకోలాటములతో గ్రామోత్సవం, రథోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాథుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, మృత్యుం జయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరుగకుండా భద్రతా నియమాలను పాటించాలి



మేళ్ళచెరువుడిసెంబర్ 30 ప్రభాతవామ్మడల కేంద్రమైన మేళ్ళచెరువులో మంగళవారం జరిగిన రహదారి భద్రతామాసోత్స వాల సదస్సులో మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని, తహశీల్దార్ నూకల రాజేంధర్రెడ్డి, యస్.ఐ. పరమేశ్ మాట్లాడుతూ జనవరి1 నుంచి జనవరి అఖరి వరకు రహదారిభద్రతామాసోత్స వాల కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించాలని రోడ్డుప్రమాదాలు జరుగకుండా భద్రతానియమాలను పాటించాలని అన్నారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అతివేగంగా వాహనములు నడుపవద్దని మత్తుపదార్థములకు దూరంగా ఉండాలని రాత్రివేళలో పశువులను మూలమలుపులను గమనించాలని కోరారు. రహదారులలో ప్రమాదములు జరిగేవిధంగా మూలమలుపులు ఉన్నచోట హెచ్చరికబోర్డులు ఏర్పాటుచేయాలని అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు అన్ని శాఖల అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ సదస్సులో స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి పంచాయితీజ్ ఎ.ఇ. చింతలచెర్వు గోపి అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు పలుశాఖల అధికారులు అన్నిగ్రామపంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి

**గరిడేపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలంలో ప్రజలు ముక్కోటి ఏకాదశి పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముక్కోటి ఏకాదశి కావడంతో మండలంలోని ప్రధాన దేవాలయాల్లో ఉత్తర ద్వారం నుంచి ఆలయంలోకి భక్తులను అనుమతించారు. గరిడేపల్లి, పొను గోడు కీతవారిగూడెం తదితర దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గరిడేపల్లి లోని వెంకటేశ్వర దేవాలయం, రామాలయం లో, పొనుగోడు లోని వేణుగోపాల స్వామి ఆలయంలో వేకువ జాము నుంచి ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శనం చేసుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గరిడేపల్లి లోని రామాలయంలో గోదాదేవి అమ్మవారికి మహిళా భక్తులు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఆలయ అర్చకులు సుదర్శన శ్రీనివాసాచార్యులు, రాజన్ ఆచార్యులు, పొనుగోడు దేవాలయ అర్చకులు నరసింహా ఆచార్యులతో పాటు పొనుగోడు గ్రామ సర్పంచ్ కటకం వేణు, సర్వారం మాజీ సింగిల్ విండో చైర్మన్ బండా నర్సి రెడ్డి, మహిళా భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రామాలయంలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 30, ప్రభాత వార్త



హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస వైకుంఠ ఏకాదశి సందర్భం గా మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. తెల్లవారు జా ము నుంచి దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి ముక్కోటి ఏకాదశి పూజలు చేసేందుకు బారు లు తీరారు. ఈ సందర్భం గా దేవాలయంలో గోదస్తో త్రము, రామానుజస్తోత్త రములు, తిరుప్పావైసేవా కాలం, మంగళ శాసనాలు నిర్వహించి స్వామి వారిని గరుడ వాహనంపై అధిష్టిం చి గుడి చుట్టూ ప్రదక్షిణలు గావించారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం భక్తులకు అందించారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పములు, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావిం చా రు. తర్వాత స్వామివారి ని పట్టణంలో ఊరేగించా రు. ఈ కార్యక్రమంలో ఆల య కార్యనిర్వాహణాధికా రి గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు శ్రీనివాస చార్యులు, రామకృష్ణమా చార్యులు జగన్నాథచార్యు లు, రంగభట్టారాచార్యు లు, భాస్కరాచార్యులు కోట సూర్య ప్రకాశరావు, అరవింద రెడ్డి, గుండా రమేష్, వాసుదేవరావు వెంకటేశ్వరరావు కోట హరిప్రసాద్, పొనుగు పాటి. అశోక్ తిరుపారెడ్డి కిరణ్, పశ్య పిచ్చమ్మ, వెన్న పద్మ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేరడలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

చిట్యాల రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలోని శ్రీ అండాళ్ శ్రీ సీతా రామాంజనేయస్వామి ఆలయంలో 45వ మార్గళి ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్తర వైకుంఠ ద్వార దర్శనాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీరంగం పాండురంగాచార్యుల ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, సంకీర్తనలు, విష్ణు సహస్రనామ పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ శాశ్వత నిధికి ఆలయ అధ్యక్షుడు పిల్లలమర్రి లక్ష్మయ్య రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ ఉత్సవాల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాపని జనార్దన్, ఎంపీటీసీ కోటేష్, గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి మేకల వెంకటేశ్వరరావు, ఆలయ అధ్యక్షుడు పిల్లలమర్రి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ముశం శ్రీనివాస్తో పాటు ఆనందం కృష్ణయ్య, చెరుపల్లి గోవర్ధన్, ముశం రామస్వామి, గంజి శ్రీనివాస్, మిర్యాల సత్యనారాయణ, గంజి గణేష్, కర్నాటి దినేష్, మిర్యాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# తాళ్లవెల్లంలలో కూరగాయల రైతులకు అవగాహన కార్యక్రమం

చిట్యాల రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో కూరగాయల సాగు చేస్తున్న రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీమతి సుభాషిణి గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూరగాయల సాగులో రైతులు పాటించాల్సిన మెళకువలు, బిందు సేద్య విధానం ప్రాముఖ్యత, పండించిన కూరగాయలను మార్కెటింగ్ చేసుకునే విధానం గురించి వివరించారు. అలాగే ఎఫ్ పీవోల ఏర్పాటు, వాటి ఉపయోగాలు, సమీకృత వ్యవసాయ విధానం, పందిళ్లపై కూరగాయల సాగు వంటి అంశాలను తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల సాగుకు అందిస్తున్న రాయితీలను తెలియజేశారు. అనంతరం గ్రామానికి చెందిన రైతు పజ్జూరి అజయ్ రెడ్డి సాగు చేస్తున్న అరటి తోటను సందర్శించి సాగు పద్ధతులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి శ్వేత, గ్రామ సర్పంచ్ జోగు సురేష్, ఉద్యాన విస్తరణ అధికారి రహీమ్, పంచాయతీ కార్యదర్శి, డ్రిప్ ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులు, ఎఫ్ పీవో ప్రతినిధులు శేఖర్, వినయ్, వంశీ, రైతులు అజయ్ రెడ్డి, గోపగోని వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి లింగస్వామికి ఘన సత్కారం

చిట్యాల రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు చిట్యాల మండలంలోని బొంగోనిచెర్వు గ్రామ పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామిని ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంస పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా మంగళవారం బొంగోనిచెర్వు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కట్ట అశయ్య, ఉపసర్పంచ్ సామిడి సాయి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సామిడి మోహన్రెడ్డిలు లింగస్వామిని శాలువతో సత్కరించి అభినందించారు. అనంతరం మహిళలకు మహిళా శక్తి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మహేందర్రెడ్డి, తీగల శ్రీధర్రెడ్డి, బందారు రాఘవరెడ్డి, నల్ల కళావతి రాంరెడ్డి, కట్ట సత్యనారాయణ, పుష్ప రాఘవరెడ్డి, కందాటి వెంకట్రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల రక్షణ పై దృష్టి పెట్టాలి

గరిడేపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :

నర్సరీలో మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కోరారు. మండలంలోని గరిడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. కొత్తగా ఇచ్చిన లక్ష్యాల ప్రకారం మట్టిని తెప్పించి బ్యాగులలో నింపాలని సిబ్బందికి ఆదేశించారు. మొక్కల పెంపకం, సంరక్షణపై ఆమె సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, ఏపీవో సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, బిల్ కలెక్టర్ సతీష్, గుండు సైదులు గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**నడిగూడెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా భక్త శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. వేకువజామున తలంటు స్నానాలు ఆచరించి ఆలయాలను సందర్శించి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, రామాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, నారాయణపురం, తెల్లబెల్లి, వేణుగోపాలపురం తదితర గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస వేడుకలు కూడా నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా వచ్చే శుభ ఫలితాలను, ముక్కోటి ఏకాదశి ప్రాధాన్యతను



తెలియజేశారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## రైతులకు అందుబాటులో గ్రోమోర్ సేవలు

**నడిగూడెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

:మండల వ్యాప్తంగా రైతులకు మన గ్రోమోర్ ద్వారా మరిన్ని సేవలు అందించటం సంతోష దాయకమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతిమ్మ సుదీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో మన గ్రోమోర్ ఎరువుల దుకాణంను నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ఎమ్మార్పీ ధరకే ఎరువులను, మందులను విక్రయించాలని యజమాన్యానికి సూచించారు. ఎరువులు విక్రయంతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంపై రైతులకు తగిన సూచనలు సలహాలు అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 1030 మన గ్రోమోర్ సెంటర్లు ఉన్నాయని నడిగూడెం సెంటర్ 1030వ సెంటర్ అని మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ ప్రతాప్ బాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో గోలి మాల్సూర్, వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య, నడిగూడెం ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, గుండు మహేంద్ర



ప్రసాద్, కాసాని గోపినాథ్, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ తిరుపతి రెడ్డి, ఏరియా కంట్రోలర్ బాలకృష్ణ, స్టోర్ మేనేజర్ కృష్ణ సాయి, ఏఈఓ పిచ్చయ్య, రైతులు పందిరి వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్, గుండు విజయ రామారావు, పల్లపు నాగేశ్వరరావు, తంగేళ్ల లింగయ్య, పాలక రంగయ్య, శ్రీరాముల సైదులు, పాలకి రవి, దున్నా గురవయ్య, సమద్, సందీప్, శ్రీను, విజయ్, మన గ్రోమోర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి

**నడిగూడెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

:నడిగూడెం గ్రామ అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నడిగూడెం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో మండల విశ్రాంత ఉద్యోగులు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు. ఈ సందర్భంగా సన్మానించిన విశ్రాంత ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు,



కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, మండల కార్యవర్గ సభ్యులు తూము వెంకటేశ్వరరావు, దున్న అంజయ్య, వేపూరి రాములు, మామిడి నరసింహారావు, శ్రీమతి పి. విజయమ్మ, సీనియర్ పెన్షనర్లు షేక్ హబీబుద్దీన్, షేక్ ఇబ్రహీం, రణబోతు అప్పిరెడ్డి, యలకా వెంకట్ రెడ్డి, పందిరి వెంకటరెడ్డి, ఏనుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవం

**నడిగూడెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

:మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పలు శాఖల అధికారులు పౌర హక్కుల దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేశారు. పౌర హక్కులను పూర్తిస్థాయి లో ఉపయోగించుకున్నప్పుడు అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. గ్రామంలో సంఘ బంధం కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వము 10 లక్షల రూపాయలు మంజూరు చేసింది. భవన నిర్మాణానికి గాను కావలసిన స్థలము గ్రామంలో ఉండడంతో గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాన్ని సర్పంచ్ గోసుల రాజేష్ కేటాయించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానం ప్రతులను సీసీకి అందజేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ




ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, జిపిఏ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

**. కోదాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

: ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సు కీలకమని, ఆ సమయంలో విద్యార్థులు పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సీ బీ ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వీ.లక్ష్మీ నారాయణ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ ఎస్ వీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎన్ ఆర్ ఎస్ ఐ ఐ టీ, మెడికల్ అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ వంటి పట్టణ ప్రాంతాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందించి, వారిని జాతీయ స్థాయి ర్యాంకర్లుగా తయారుచేస్తున్న ఎన్ ఆర్ ఎస్ అకాడమీ కృషి అభినందనీయమన్నారు.. విద్యార్థులు తాము చదువున్న విద్యా సంస్థ కు అతిథిగా వెళ్ళడం గొప్ప విషయమని, దానిని విద్యార్థులు సాధించాలని కోరారు. అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ సంస్థ




ఆవిర్భావం, దానికి గల కారణాలు, సంస్థ లక్ష్యాల గురించి వివరించారు. అకాడమీ అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, అకాడమీ కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ పీ . నాగేశ్వర రావు, ఏ వో లు మోనిక, పీ ఆర్ వో మల్లికార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన యశ్వంత్



**చిలుకూరు, డిసెంబర్ 30, ప్రభాత వార్త**

ఈనెల 26వ తేదీ నుండి 30 వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం చండీగర్ లో జరిగిన నార్త్ ఈస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ 2025 2026 జరిగిన పోటీలలో చిలుకూరు మండల కేంద్రానికి చెందిన ఎడవల్లి యశ్వంత్ గౌడ్ 282 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు యశ్వంత్ తండ్రి ఎడవల్లి పుల్లారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన యశ్వంత్ ను చిలుకూరు గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**చిలుకూరు, డిసెంబర్ 30, ప్రభాత వార్త**

చిలుకూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళవారం భక్తులు, ప్రజలు జరుపుకున్నారు. వేకువ జాము నుండే భక్తులు తలస్థానాలు ఆచరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొంతమంది భక్తులు ఉపవాస దీక్షలు చేశారు. ఉత్తర ద్వారా దర్శనం వల్ల వచ్చే శుభ ఫలితాలను ముక్కోటి ఏకాదశి ప్రాధాన్యతను అర్చకులు భక్తులకు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాల వినియోగం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప స్వామి మందిరంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## చిమ్మ చీకట్లలో బాబు నగర్

**కోదాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**



ప్రధాన రహదారి 65వ జాతీయ రహదారి నుండి బాబు నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై గత మూడు నెలలు నుండి ఎల్ఈడీ లైట్లు వెలగక ప్రయాణికులు ఇబ్బంది గురవుతున్నారు. ఈ మేరకు ప్రతిరోజు సైకిలింగ్ కు వెళ్లే ఓ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సంగమేశ్వర ప్రసాద్ మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అక్టోబర్లోనే తాను ఈ విషయమై మున్సిపాలిటీ కి దరఖాస్తు చేసేనా ఫలితం మాత్రం లేదన్నారు. రెండు రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినప్పటికీ ఇప్పటివరకు ఆ పని జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి గుండా నిత్యం వందలాది మంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తుంటారని, ఈ పరిస్థితిలో రాత్రిపూట ఎదురుగా ఏ వాహన వస్తుందో తెలియని పరిస్థితిలో పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇక తెల్లవారుజామున వాకింగ్ కు వెళ్లే వారికి ఇబ్బందిగా మారిందని, తక్షణమే లైట్లను అమర్చి సమస్యను పరిష్కరించాలని మునిసిపల్ కమిషనర్ ను కోరారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా అనుముల మండలంతో పాటు మున్సిపాలిటీలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాలియా మున్సిపాలిటీలోని శిరిడి సాయి మందిరం, భక్తాలయం స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, సీతారామచంద్రస్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు గోవర్ధన రాఘవాచార్యులు, మనోజ్ పాండే, వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణుమూర్తి నిద్ర నుంచి మేలుకొని ముక్కోటి దేవతలకు దర్శనం ఇచ్చే అతి పవిత్రమైనది ఈ ముక్కోటి ఏకాదశి నీ అర్చకులు తెలిపారు. అదేవిధంగా హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్



రెడ్డి, అనుమల మండలం ఎంపీడీవో సుజాతలు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారం నరేష్, ఉపాధ్యక్షులు కోరే రమేష్ లు అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ 56వ దినోత్సవ వేడుకల సందర్భంగా హాలియాలో జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్రంలో అధ్యయనం పోరాటం" నినాదంతో కొంత మంది తో ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల మంది విద్యార్థులు సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందన్నారు. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని



విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వర్షిత్, నాగరాజు, కార్తిక్, శివ, అఖిల్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

**ఎస్సై, మున్సిపల్ కమిషనర్**

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**

హాలియా మున్సిపాలిటీ పరిధిలో వీధి వ్యాపారస్తులు ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్, మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డి హెచ్చరించారు. హాలియా మున్సిపాలిటీలోని ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కారణంగా పాదచారులకు అసౌకర్యం కలిగించేలా పుట్ పాత్ లపైనా ఏర్పాటు చేసిన ఆక్రమణలను మున్సిపల్ సిబ్బందితో కలిసి మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాలియా ప్రధాన కూడలి నుంచి దేవరకొండ రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, సాగర్ రోడ్లపై చిరువ్యాపారులు తమ వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్స్, పండ్ల వ్యాపారాలు, రోడ్డుపై ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండటంతో పాటు వాహనాలు పార్కు చేస్తున్నారు. దీంతో ప్రజలకు, అటు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు



కలుగకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. హాలియా మున్సిపాలిటీలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకుని వారంలో ఒకసారి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పూర్తిస్థాయిలో ఫుట్పాత్ లపై అక్రమాలను తొలగిస్తామని వారు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్థానిక వ్యాపారులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో 2వరోజు ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

**రాజేష్ మృతికి కారణమైన ఎస్సైను సస్పెండ్ చేయకపోతే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాంఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల ఇన్చార్జ్ మేడి శంకర్**

**అనంతగిరి డిసెంబర్ 30 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో రెండవ రోజు ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, నిరాహార దీక్ష అనంతగిరి మండల ఇన్చార్జ మేడి శంకర్ మాదిగ హాజరై మాట్లాడారు కర్ల రాజేష్ మృతికి కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి భాద్యులైన పోలీస్ అధికారులందరిపై ఎస్సి,ఎస్టీ అట్రాసిటి చట్టం,హత్యయత్నం క్రింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ కుటుంంబానికి న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగిస్తూ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజేష్ మృతిని వ్యతిరేకిస్తూ దళితులంతా దీక్షలు చేపడుతున్నప్పటికీ జిల్లా ఎస్పీ స్పందించకపోవడం ఎస్సైను ఇంతవరకు సస్పెండ్ చేయకుండా నిరంకుశంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎస్సై రెడ్డి కులానికి చెందిన వాడు కాబట్టి ఎస్సైని కాపాడుతూ దళితులపై హత్యలను ప్రోత్సహిస్తున్నట్టుగా ఎమ్మెల్యే తీరు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నదన్నారు. ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకపోతే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కోదాడ నియోజకవర్గం మాదిగలంతా ఏకమై ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఇంటిని ముట్టడించడం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా కర్ల రాజేష్ కుటుంబానికి చట్టపరంగా న్యాయం జరిగేలా సహకరించాలని, లేనిపక్షంలో రాబోవు కాలంలో మాదిగలు అంతా ఏకమై సమాజాన్ని కూడగొట్టుకొని పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. జనవరి 10వ తారీఖు మంద కృష్ణ మాదిగ కర్ల రాజేష్ సంతాప సభకు ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గం కేంద్రానికి హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో మాదిగలంతా పెద్ద సంఖ్యలో సంతాప సభకు తరలివచ్చి విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండపల్లి, సూర్య ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు సైదమ్మ, రత్తమ్మల తోపాటు మాదిగ మహిళలు, మాదిగ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి

**పెద్దవూర డిసెంబర్ 30 ప్రభాత వార్త**



మండల పరిధిలోని బాసోని బాయి గ్రామంలో లో విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. రైతు ఎర్ర కిషన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ట్రాన్స్ఫార్మర్ దిమ్మె వద్ద ఎద్దు మేతకు వెళ్లడంతో పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు ఎద్దు కుతగలడంతో కరెంట్ షాక్ తగిలి మృతి చెందిందని తెలిపారు. దీంతో ఆర్థికంగా నష్టపోయానని వాపోయారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు

**త్రిపురారం, డిసెంబర్ 30. ప్రభాతవార్త:.**



పుష్య మాస శుక్ల పక్ష ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అంటారని వేద పండితులు చెబుతారు. మంగళవారం వైకుంఠ ( ముక్కోటి) ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు బొర్రాయిపాలెం తదితర గ్రామాలలో గల వైష్ణవ( శ్రీ వెంకటేశ్వర స్వామి) దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు ప్రవేశం కల్పించి స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. శ్రీ మహావిష్ణువు ముక్కోటి దేవతలతో కలిసి భూలోకము వచ్చి దర్శనమిస్తారు గనుక దీనిని ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని విష్ణుమూర్తి విగ్రహము, చిత్రపటం వద్ద కుంకుమ చందనం పుష్పార్చన తో అలంకరించి కలశం ఏర్పాటు చేసుకొని జాజి, తామర తదితర కుసుమాలు తులసిదళంతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము స్వామివారికి పాయసం, కేసరి మొదలైన తీపి పదార్థాలతో పాటు ఆకు పచ్చని పండ్లను నైవేద్యంగా సమర్పించాలన్నారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వేదశ్రీ జీడి కంటి సురేంద్ర రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా మండలంలోని బొర్రాయి పాలెం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎస్సై కైగూ రి నరేష్ దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి శేష వస్త్రాల సమర్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు

## వెంకటేశ్వర్లు నాయక్ కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

**త్రిపురారం, డిసెంబర్ 30. ప్రభాతవార్త:.**



మండలంలోని లోక్యతండ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు నాయక్ ఇటీవల ప్రమాదంలో మరణించడంతో మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల పాఠశాలలో అతనితో పాటు విద్య నిర్దేశించిన సహచర విద్యార్థులు మృతుని కుటుంబానికి చేయూత అందించారు. తండావాసుల సమక్షంలో పూర్వ విద్యార్థులు మోహన్ బాబు, రమేష్, సీతారాం, నాగేందర్, సైదా, కుర్రా చక్రవర్తి, దేవ్ సింగ్ లు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పంతో రూ 42,000/ల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేనావత్ జ్యోతి కాంతారావు మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్ అనేది ఆపదలో ఉన్న బాధిత కుటుంబాల్ని ఆదుకోవడంలో వారి కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం తండావాసులు పూర్వ విద్యార్థులను అభినందించారు.

# నీళ్లలేమితో నిలిచిన డయాలసిస్ సేవలు

మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల ప్రాణాలపై ముప్పు..
వారం రోజులుగా నీళ్లు లేక చికిత్సలకు అంతరాయం
పట్టించుకోని సంబంధిత అధికారులు – రోగులు, సిబ్బంది ఆవేదన
ప్రభుత్వ ఆసుపత్రిలో బయటపడిన నిర్లక్ష్యం
నీళ్లు లేక డయాలసిస్ జరగట్లేదు" – పేషెంట్ల వాపు
దూర గ్రామాల నుంచి వచ్చి నిరాశతో తిరుగు ప్రయాణం
అయ్యో బాబు.. మా ప్రాణాలు పోతున్నాయి" – రోగుల కన్నీటి మొర
బోరు మోటర్ చెడిపోవడమే ప్రధాన కారణం
మరమ్మతులు చేపట్టడంలో అధికారుల అలసత్వం
వారం రోజులుగా పరిష్కారం కాని సమస్య
సిబ్బంది ఇబ్బందులు అర్ధరాత్రి కూడా నీళ్లు మోయాల్సిన పరిస్థితి
మానసిక ఒత్తిడిలో ఆసుపత్రి సిబ్బంది
అధికారులపై విమర్శ ఫిర్యాదులు చేసినా స్పందించని సంబంధిత అధికారులు
ప్రజారోగ్యంపై నిర్లక్ష్య ధోరణి ప్రాణాలతో చెలగాటమా?
వెంటనే బోరు మోటర్ బాగుచేయాలని రోగుల డిమాండ్
నిరంతర నీటి సరఫరా కల్పించాలని విజ్ఞప్తి
ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలంటూ రోగుల మొర
విషయం తెలుసుకున్న వార్త ప్రతినిధి పరిశీలన








**మర్రిగూడ డిసెంబర్ 30ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న ..30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి)..లో తీవ్ర నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రిలో నీటి సౌకర్యం లేకపోవడం వల్ల డయాలసిస్ పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా నీళ్లు రాకపోవడంతో సరైన సమయానికి డయాలసిస్ జరగక రోగుల ప్రాణాలే ప్రమాదంలో పడుతున్నాయి. డయాలసిస్‌కు నీరు అత్యంత కీలకమైనదైనా, సంబంధిత అధికారులు ఈ సమస్యను పట్టించుకోకపోవడం పట్ల రోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి ఆశతో ఆసుపత్రికి వస్తున్న పేషెంట్లు నీళ్లలేమి కారణంగా గంటల తరబడి వేచి చూసి నిరాశతో తిరిగి వెళ్తున్న పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న వార్త ప్రతినిధి మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అక్కడికి వచ్చిన డయాలసిస్ పేషెంట్లు కన్నీళ్లతో తమ గోడును వినిపించారు. చారగొండ గ్రామానికి చెందిన డయాలసిస్ పేషెంట్ కావాలి బుచ్చయ్య మాట్లాడుతూ, "డయాలసిస్‌కు నీళ్లు తప్పనిసరి. కానీ ఇక్కడ నీళ్లు లేక సరైన సమయానికి చికిత్స అందడం లేదు. దూరం నుంచి వచ్చి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది" అని వాపోయాడు. అంతంపేట గ్రామానికి చెందిన ఆంబోతు రాగ్య నాయక్ మాట్లాడుతూ, "వారం రోజులుగా నీళ్లు రావడం లేదు. మోటర్ బాగు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు. అయ్యో బాబు.. మా ప్రాణాలు పోతున్నాయి" అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా నాంపురం గ్రామానికి చెందిన మరో డయాలసిస్ పేషెంట్ మాట్లాడుతూ, "మోటర్ చెడిపోయిన కారణంగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. డయాలసిస్ సరైన టైమ్‌కు అందాలంటే వెంటనే మోటర్‌ను బాగుచేయాలి" అని వేడుకున్నాడు. నీళ్లలేమి ప్రభావం రోగులకే పరిమితం కాలేదు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "నీళ్లు లేకపోవడంతో కింది నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు నీళ్లు మోయాల్సి వస్తోంది. , మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోంది" అని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బోరు మోటర్‌ను తక్షణమే బాగుచేయాలని ఆసుపత్రికి నిరంతర నీటి సరఫరా కల్పించాలని డయాలసిస్ పేషెంట్లు, వారి కుటుంబ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నీళ్లలేమి కారణంగా చికిత్స నిలిచిపోవడం ప్రజారోగ్య వ్యవస్థపై ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చండూరు మున్సిపాలిటీలో కన్నుల పండుగగా వైకుంఠ ఏకాదశి మహోత్సవం

...వెంకటేశ్వర స్వామి,సీతారామచంద్ర స్వామి
ఆలయాల్లో కిక్కిరిసిన భక్తజనం
...వైకుంఠ ద్వార దర్శనంతో పరవశించిన భక్తులు



**చండూరు,30డిసెంబర్,ప్రభాతవార్త:** చండూరు మండలంలోని చండూరు మున్సిపాలిటీ కేంద్రంగా ముక్కోటి ఏకాదశి,వైకుంఠ ఏకాదశి పర్వదినం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించబడింది. పట్టణంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం,శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాల్లో తెల్లవారుజామునుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దేవాలయాలను కిక్కిరిసేలా చేశారు.వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు ఉపవాస దీక్షలతో,భక్తిశ్రద్ధలతో బారులు తీరారు.ఓం నమో నారాయణాయ", "గోవిందా... గోవిందా..." అనే నామస్మరణలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. మహిళలు, వృద్ధులు, యువత, చిన్నారులు కుటుంసమేతంగా పాల్గొనడం విశేషంగా కనిపించింది.వైకుంఠ ద్వార దర్శనానికి విశేష ప్రాధాన్యం: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రెండు ఆలయాల్లో ప్రత్యేకంగా వైకుంఠ ద్వారాన్ని ఏర్పాటు చేశారు.ఈ ద్వారం గుండా దర్శనం చేసుకుంటే మోక్షప్రాప్తి కలుగుతుందన్న శాస్త్రీయ నమ్మకంతో వేలాది మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. తెల్లవారుజామునుంచి రాత్రివరకు నిరంతరంగా దర్శనాలు కొనసాగాయి.ప్రత్యేక పూజలు, అభిషేకాలు: ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుప్రభాత సేవ,తిరుప్పావై పఠనం,విశేష అలంకార సేవ,పంచామృతాభిషేకం,సహస్రనామార్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు.భజనలు, కీర్తనలు,హరికథలతో ఆలయాలు ఆధ్యాత్మిక కళకళలాడాయి.అన్నదాన కార్యక్రమాలు: ఆలయ కమిటీలు,భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం నుంచీ సాయంత్రం వరకు వందలాది మంది భక్తులు అన్నదానంస్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలు భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి.భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక ఏర్పాట్లు: భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీలు,మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. క్యూలైన్లు, తాగునీటి సదుపాయం,పారిశుద్ధం ఏర్పాటు చేశారు.పోలీసులు బందోబస్తు నిర్వహించి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పారు.ఆధ్యాత్మికతతో పరవశించిన చండూరు: వైకుంఠ ఏకాదశి సందర్భంగా చండూరు మున్సిపాలిటీ మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ పర్వదినం చండూరులో భక్తిశ్రద్ధలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని భక్తులు అభిప్రాయపడ్డారు.




## కొండమల్లేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

**కొండమల్లేపల్లి,30డిసెంబర్,ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో ఎస్ఐ అజ్మీర రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.మద్యం తాగి వాహన నడిపినవారికి మైనర్ బాలురను,డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్,బండి సరైన పత్రాలు లేనటువంటి వాహనాలు మంగళవారం తనిఖీ చేసి మద్యం సేవించిన వాహనాదారులకు,చలానాలను విధించారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేసినా, మైనర్ బాలులకు వాహనాలు ఇస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ అజ్మీర్ రమేష్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ హేము,భాస్కర్ వెంకటకృష్ణ లక్ష్మణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతకు అందుబాటులో యూరియా

...మండల వ్యవసాయ అధికారి జానకిరాములు



**కొండమల్లేపల్లి,30డిసెంబర్,ప్రభాతవార్త:** రైతులకు యూరియా యాప్ ద్వారా సులభంగా పొందే అవకాశం లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి ఎర్రంశెట్టి జానకి రాములు తెలిపారు.స్థానిక మన గ్రోమోర్ కేంద్రంలో రైతులకు శిక్షణలో భాగంగా యాప్ పనిచేసే విధానంపై ఆయన అవగాహన కల్పించారు. యూరియాను బుకింగ్ చేసుకునేందుకు ప్లే స్టోర్‌లో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని,ఆ తర్వాత యాప్‌లో తమ తమ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలని తెలిపారు.అనంతరం రైతు తన పట్టా పాస్ బుక్ నెంబర్ అందులో నమోదు చేయాలని అన్నారు. కావలసిన మోతాదులో యూరియాను కొనుగోలు చేయవచ్చునన్నారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో ఏదైనా సమస్య ఉంటే స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.కాగా మల్లేపల్లికి చెందిన రైతు రమావత్ కాలు తాను ఫెస్టిలైజర్ బుకింగ్ యాప్‌లో యూరియా బుక్ చేసుకోగా సులభంగా లభించినట్టు ఈ సందర్భంగా తెలిపారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన

**మర్రిగూడ,డిసెంబర్ 30 (ప్రభాతవార్త):** మర్రిగూడ రైతు వేదికలో మంగళవారం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ సహాయ సంచాలకుడు బి. వేణు గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ యూరియా అవసరమైన రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో ముందుగా నమోదు చేసుకుని బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్‌లో బుకింగ్ చేసుకున్న తర్వాతే సంబంధిత డీలర్లను సంప్రదించాలని తెలిపారు. యాప్ వినియోగంలో రైతులకు ఏవైనా సందేహాలు, సమస్యలు ఎదురైతే తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ విధానం ద్వారా ఎరువుల సరఫరాలో పారదర్శకత ఉండడంతో పాటు రైతులకు సకాలంలో ఎరువులు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సహాస్‌తో పాటు మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రమాదాలు జరిగే స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 30** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి, నార్కట్పల్లి అద్దంకి హైవే పై నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండడంతో ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని నలగొండ జిల్లా ఎస్పీ శర చంద్ర పవర్ స్థానిక పోలీసులకు సూచించారు. మంగళవారం ఇటీవల ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకున్న స్థలాలను ఆయన డి.ఎస్.పి శివరాం రెడ్డితో కలిసి పరిశీలించి, నార్కట్పల్లి సిఐ నాగరాజు,ఎస్ఐ క్రాంతి కుమార్ మరియు సంబంధిత సిబ్బందికి తగు చర్యలకు సూచనలు అందజేశారు. డిఎస్పి శివరాం రెడ్డి హైవేపై ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి ఎస్పీ శరత్ చంద్ర పవర్ కు వివరించారు. హైవే అథారిటీస్ తో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అవసరమైన చోట బోర్డులను, స్పీడ్ బ్రేకర్లను, బేరికెట్లను ఏర్పాటు చేయించాలని, వీలైనంత వరకు ప్రమాదాలను



నివారించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వాహనదారులు కూడా పోలీసు అధికారులకు సహకరించాలని కోరారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరి కన్నా ఎక్కువమంది ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రమాదాలకు కారకులైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇడుకుల్ల బిక్షమయ్య, మట్టపల్లి నాగరాజు,గెల్లి మల్లేష్, ఇడుకుళ్ళ సంపత్, విజయసింహ,పుల్లెంల ఫణి, నాయకులు,కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి..


నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 30** మంగళవారం నాడు నగరికల్ పట్టణంలోని పన్నాల గూడెం క్యాంప్ కార్యాల నందు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు 9, లక్షల 67 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయం నిధిఆపదలో ఆసుపత్రుల పాలైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు, నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో బోళ్ల వెంకటరెడ్డి గంగాధర్ పద్మ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి




**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 30** శ్రీ మహావిష్ణువుని ప్రత్యేకంగా కొలిచే పండుగ వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి. సూర్య మానం ప్రకారం ధనుర్మాసంలో వచ్చే శుక్ల ఏకాదశి రోజున వైకుంఠ ఏకాదశి పర్వదినంగా హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఎక్కువగా ఇది పుష్య శుద్ధ ఏకాదశి రోజున వస్తుంది. వైకుంఠ ఏకాదశి రోజున అన్ని వైష్ణవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు.శ్రీ మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో కూడి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇస్తాడు. మూడు కోట్ల దేవతలతో కూడి దర్శనం ఇస్తాడు కాబట్టి వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానం. వైకుంఠ ఏకాదశిని త్రికోటి ఏకాదశి, పుత్ర ఏకాదశి అనికూడా పిలుస్తారు.ముక్కోటి ఏకాదశి రోజునే క్షీర సాగర మథనంలో హాలాహలం పుట్టింది. సమస్త జీవకోటి హాలాహల ప్రభావంతో సతమతం అవుతుంటే, పరమ శివుడు విషాన్ని తన గొంతులో ధరించి జీవకోటికి ఉపశమనం కలిగిస్తాడు. అంతటి ప్రాశస్త్యం కలిగిన ముక్కోటి ఏకాదశి వేడుకలు నార్కెట్పల్లి మండలంలోని అన్ని వైష్ణవాలయాలలో,పట్టణ కేంద్రం లోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి



దేవాలయంలో మంగళవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించబడినవి. తెల్లవారుజామున తిరుప్పావై సేవా అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించి గరుడ వాహనంపై వేంచేయింపజేసి ఉత్తర దిశ నుండి దర్శించుకునేలా ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయబడినవి. గ్రామస్తులు వేకువజాము నుండే స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ స్వామివారి శేష వస్త్రాలతో,అర్చకులు కారంపూడి కృష్ణమాచారి వేణు చారి వేద ఆశీస్సులతో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో దోసపాటి విష్ణుమూర్తి,పసునూరి శ్రీనివాస్, అమరవాది రాములు,ఐతరాజు రమేష్, పసునూరి పాండురంగయ్య, పసునూరి దయాకర్, రమేష్,దుబ్బాక శ్రీధర్,బిళ్ళకంటి శ్రీకాంత్, బండారు రమేష్,బెల్లి దశరథ, బోయపల్లి శీను పద్మ, పుల్లెంల మహేష్,వెంకట్ తదితర పట్టణ ప్రముఖులు, గ్రామస్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వారం నుండి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు విశేషంగా స్వామివారికి మంగళ నీరాజనాలు సమర్పించారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 30



తెలంగాణ రాష్ట్ర మహిళలకు దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అందించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంగళ వారం నార్కట్పల్లి మండల కేంద్రంలో ని గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సమయంలోనే చీరలు అందుబాటులోకి వచ్చినప్పటికీ ఎన్నికల నియమావళి అనుసరించి ప్రభుత్వ పథకాలు అమలు చేయకూడదనే నిబంధన కారణంగా వీటిని పంపిణీ చేయలేదని, ఇప్పుడు ఎన్నికలు ముగిసిపోయినందున ఎన్నికల నియమావళి ఎత్తివేయడం తో చీరల పంపిణీ పున ప్రారంభించామని, అపోహలను నమ్మొద్దని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ఆడపడుచుకి ఇందిరమ్మ చీరలు అందించాలని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది, అందరికీ తప్పకుండా చీరలు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ శిరీషరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి ఎండీ సుభానుద్దీన్, వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అభివృద్ధి కొరకు పాదయాత్ర

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 30

గోమాత గౌరీ నిత్యసేవకులు బై రోజు సతీష్ చారి తన పుట్టినరోజు సందర్భంగా నార్కట్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం నుండి శ్రీ ధర్మేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా దేవస్థానం అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వారికి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు ఉత్తరపల్లి అనంతచార్యులు,శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి అన్నప్రసాదం కార్యక్రమం వ్యవస్థాపకులు గడగొజు సత్యనారాయణ చారి, శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చిన్న నారాయణపురం అర్చకులు బై రోజు సైదాచార్యులు, బై రోజు యాద చారి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి ఉద్యమాలను అణిచివేయలేరు

అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలి..

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 30** మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయంలో నెలకొన్న విద్యార్థి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పోరాటం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించినందున, ఈ అక్రమ కేసులలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కోర్టులో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకులు



వాడపల్లి నవీన్, మల్లేష్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నించడం నేరం కాదుని, అక్రమ కేసులతో విద్యార్థి ఉద్యమాలను అణిచివేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు ప్రజాస్వామ్య విరుద్ధం అని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ఉద్యమ నాయకులపై కేసులు పెట్టడం దుర్మార్గపు విధానం అని ధ్వజమెత్తారు. ఇటువంటి అక్రమ కేసులు విద్యార్థి ఉద్యమాలను ఆపలేవని అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు మా పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని అన్నారు. విద్య, హక్కులు, న్యాయం కోసం చివరి వరకు పోరాడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వెంటనే తమపై బనాయించిన అక్రమ కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ

**చిట్యాల రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను, వెటర్నరీ డాక్టర్ అభినయ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు పశువుల ఆరోగ్యం కాపాడుకోవడంలో నట్టల నివారణ మందులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జీవాల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూదిగామ భవాని, గోపాలమిత్ర మేడి నరసింహ, యాదవ సంఘం అధ్యక్షుడు జాల యాదగిరి, వార్డు సభ్యురాలు జాల శిరీష, శ్రీనివాస్, వెంకన్న, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,

**నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి డిసెంబర్ 30** జిల్లా వ్యాప్తంగా తప్పిపోయిన, నిరాదరణకు గురైన, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలను గుర్తించి రక్షించి వారి భవిష్యత్తును కాపాడే లక్ష్యంతో" ఆపరేషన్ స్మైల్ - శ్రీ॥ " కార్యక్రమాన్ని పోలీస్ శాఖ విజయవంతంగా అమలు చేస్తోందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జనవరి 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరీకి గురవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరిలో" ఆపరేషన్ స్మైల్ ", జూలైలో" ఆపరేషన్ ముస్కాన్ " కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మూడు సబ్ డివిజన్‌ల పరిధిలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (దిజూది), లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో విస్తృత తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ వివరించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, మార్కెట్ ప్రాంతాలు, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, లాడ్జలు, ధాబాలు, పరిశ్రమలు, ఇటుక బట్టీలు, మినరల్ వాటర్ సరఫరా కేంద్రాలు, వర్క్‌షాప్‌లు తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి, 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన లేదా వదిలివేయబడిన పిల్లలు, వివిధ రకాల బాల కార్మికులు, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి




అప్పగించడం లేదా అవసరమైతే స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలతో బలవంతపు పని చేయించడం, వెట్టి చాకిరీ చేయించడం, వారి స్వేచ్ఛకు మరియు వికాసానికి భంగం కలిగించడం చట్టరీత్యా ఘోర నేరమని హెచ్చరిస్తూ, అటువంటి ఘటనల్లో పాల్పడే వ్యక్తులు, యాజమాన్యాలపై చైల్డ్ లేబర్ యాక్ట్, జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురవుతున్నట్లు, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్‌లైన్ లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని ఎస్పీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ, వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హరిత , డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బిక్షపతి, ఏ.హెచ్.టి.యూ ఎస్. ఐ రంగారెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గణేష్, హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్



**నల్గొండ .ప్రభాతవార్త .ప్రతినిధి డిసెంబర్ 30** మంగళవారం ఉదయాదిత్య భవన్లో రబీ సీజన్లో రైతులకు యూరియా సరఫరా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. జె .శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. యూరియా కోసం రైతులు గతంలో లాగా క్యూ లైన్ లలో నిలబడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తీసుకువచ్చిన"ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ " రైతులకు ఎంతో సౌకర్యంగా ఉందని తెలిపారు. ఈ యాప్ ద్వారా కూర్చున్న చోటు నుండే ఏ షాపులో ఎంత యూరియా అందుబాటులో ఉందో తెలుసుకోవచ్చని, అంతేకాక ఏ డీలర్ వద్ద ఎంత స్టాక్ ఉందో వెంటనే తెలిసిపోతుందని అన్నారు .ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ వల్ల యూరియా క్రమబద్ధీకరణ సైతం చేసుకోవచ్చని ,అలాగే ఏ పంటకు ఎంత యూరియా వేయాలో కూడా యాప్ లో అందుబాటులో ఉందని, నల్గొండ జిల్లాలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ విజయవంతంగా నిర్వహిస్తున్నప్పటికీ ఈ యాప్ పై ఇంకా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. రైతులు అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియా వాడితే భూమి సారవంతం కోల్పోయి దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని, ఈ విషయం రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో యూరియా పంపిణీని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఫర్టిలైజర్ అమ్మకం కేంద్రాల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, షామియానా, తాగునీరు ఏర్పాటు



చేయాలని, ప్రతి కేంద్రం లో కనీసం మూడు కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉదయం 6 గంటల నుండే యూరియా అమ్మకాలు ప్రారంభించాలని, యూరియా సరఫరా సక్రమంగా నిర్వహించేందుకు మండల, డివిజన్ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. డీలర్ రైతులు యాప్ ద్వారా బుక్ చేసుకొన్న ఐడి నెంబర్ ఆధారంగా యూరియాను పంపిణీ చేయాలని, ఒకవేళ ఎవరైనా రైతు యాప్లో బుక్ చేసుకోకుండా నేరుగా ఫర్టిలైజర్ కేంద్రానికి వచ్చినట్లయితే రైతులకు సహకరించి యాప్ లో బుక్ చేసుకునే విధంగా చూడాలన్నారు. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయవద్దని, అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని, ఇతర వినియోగాలకు యూరియా వాడినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, యూరియా కోసం రైతులు క్యూ లైన్లలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్ ధాన్యం సేకరణ పై సమీక్షించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, మార్క్ఫెడ్ డి ఎం జ్యోతి, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈవోలు, తహసిల్దార్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# మంత్రి కోమటిరెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

**డిసెంబర్ 30 ప్రభాతవార్త తిప్పర్తి**

మండలంలోని అంతయ్యగూడెం బి.ఆర్.ఎస్ సర్పంచ్ కన్నెబోయిన లక్మయ్య మంత్రి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్లో రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కొమటిరెడ్డి. వెంకట్ రెడ్డి గారి క్యాంప్ ఆఫీస్ లో సర్పంచ్ లక్ష్మయ్య ముగ్గురు వార్డునెంబర్లు మరియు గ్రామ నాయకులతో మంత్రి గారిని కలిసారు. ఈ సందర్భంగా మంత్రి కొమటిరెడ్డి .వెంకట్ రెడ్డి గారు సర్పంచ్ కన్నెబోయిన లక్ష్మయ్య, వార్డు మెంబర్లు కన్నెబోయిన జానయ్య, కన్నెబోయిన.సైదులు, కన్నెబోయిన .శ్రీకాంత్ గ్రామ నాయకులు అంజి, రాజు, అశోక్, సైదులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలియచేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకలు గౌరవ మంత్రివర్యులు కొమటిరెడ్డి గారు నల్లగొండ నియోజక వర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడనై అంతయ్య గూడెం సమగ్రాభివృద్ధికి పాటుపడాలనే సంకల్పంతో పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటి చైర్మన్ జూకురి.రమేష్, దీదిదితీ డైరక్టర్ పాశం.సంపత్ రెడ్డి, రామలింగాల గూడెం సర్పంచ్ ముత్తినేని .శాంసుందర్ గ్రామ కాంగ్రెస్ శాఖ అద్యక్షులు పరుశరాములు పాల్గోన్నారు



## నల్లగొండ వార్త

# యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయిలో పటిష్టం చేయాలి

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి




**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 30** నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని మనోరమ హోటల్‌లో సోమవారం రాత్రి యువజన కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం మరియు గ్రామపంచాయితీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు... గ్రామ సర్పంచిగా గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు నామినేటెడ్ పోస్టులలో యువజన కాంగ్రెస్ కు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాడు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారుఈ సందర్భంగా సమావేశంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ఐ.వై.సీ . యాప్ వినియోగంపై అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన కాంగ్రెస్ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కె.ఆర్.భవ్య, ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు నల్లగొండ జిల్లా ఇంచార్జులు దుబ్బాక చంద్రిక, పాలడుగు నాగార్జున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పెద్దగోని మోనిక, రాష్ట్ర కార్యదర్శి కొర్ర గౌతమి, నల్లగొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి కార్తీక్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్రెడ్డి భానుచందర్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు అజహరుద్దీన్, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# ఓటరు జాబితాకు సంబంధించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి పూర్తి చేయాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 30.** మంగళవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (శీ.ఖి) మ్యాపింగ్ అత్యంత కీలకమైనదని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఖచ్చితమైన డేటాతో మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ, మండల పట్టణ స్థాయిలో ఉన్న ఓట్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి, ఫీల్డ్ లెవల్ లో గుర్తించిన వివరాలను వెంటనే అప్‌డేట్ చేయాలని పేర్కొన్నారు. ప్రతి మండలంలో మిగిలిన పెండింగ్ ఓట్ల మ్యాపింగ్ వివరాలను రోజువారీగా సమీక్షించి, ఎలాంటి లోపాలు లేకుండా నివేదికలు సమర్పించాలని అన్నారు. డూప్లికేషన్ ఓటర్ ఓట్ల ఎంట్రీలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బిఎల్ఓ సూపర్వైజర్ల సహాయంతో ఇంటింటి సర్వే వేగవంతం చేయాలని, ఫోటోలు ఇమేజ్ చేసి ఫామ్ 8 పూర్తి చేయాలని అన్నారు. సమావేశం లో తహసిల్దార్లులు తమ మండలాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతిపై వివరాలను అదనపు కలెక్టర్‌కు వివరించారు. నిర్ణీత గడువు లోపల వందకు వంద శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్లు హాజరయ్యారు

## బొడ్డుగూడెంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చర్యలు

**అడ్డగూడూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
బొడ్డుగూడెం గ్రామంలో ఎక్స్‌ప్రెస్ బస్సు స్టాప్ లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్య పరిష్కారానికి నూతన సర్పంచ్ చుక్క బాబు కీలకంగా చొరవ తీసుకున్నారు.మంగళవారం తొర్రూర్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ వెన్నెల పద్మావతిని బొడ్డుగూడెం నూతన సర్పంచ్ చుక్క బాబు కలుసుకొని, గ్రామంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగకపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివరంగా తెలియజేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై గ్రామస్తుడు కందాల మహేందర్ రెడ్డి, హేమలతలు చొరవతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయం వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించి డిపో మేనేజర్‌తో మాట్లాడారు. మంత్రి సూచనల మేరకు డిపో మేనేజర్ స్పందిస్తూ, రేపటి నుంచే బొడ్డుగూడెం గ్రామంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చుక్క బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోలిపురం నవీన్ రెడ్డి, వార్డు సభ్యుడు తోట నాగేష్, గుగ్గిళ్ళ భరత్, గుండు రజిత రమేష్, చుక్క సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## చౌల్లరామారం గ్రామంలో చీరల పంపిణీ

**అడ్డగూడూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
మండలంలోని చౌల్లరామారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐకేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సర్పంచ్ మందుల రేణుక కిరణ్ హాజరై మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ తోట కృష్ణారెడ్డి, ఐకేపీ వివోఏ సుజాత, మహిళా అధ్యక్షురాలు స్వప్న, వార్డు సభ్యులు దర్శనాల మహేందర్, మాజీ వార్డు సభ్యులు తోట భాస్కర్ రెడ్డి, మహిళలు తోట నవ్య, తోట సోమలక్ష్మి, చింతల మనిషా తదితరులు పాల్గొన్నారు.



## అడ్డగూడూరులో ఐటీఐ కళాశాలకు శ్రీకారం



**అడ్డగూడూరు, డిసెంబర్ 30 (ప్రభాత వార్త):**
మండల కేంద్రంలో ఏర్పాటు కానున్న ప్రభుత్వ ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్), అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవనాల నిర్మాణానికి సంబంధించి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ, బుధవారం జరగనున్న ఐటీఐ, ఏటీసీ భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక, గనులు శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ ఏర్పాటు ద్వారా తుంగతుర్తి నియోజకవర్గ యువతకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వచ్చి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, సంబంధిత శాఖ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సి రెడ్డి, మాజీ పీఏసీఎస్ కొప్పుల నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**రామన్నపేట, డిసెంబర్ 30 ప్రభాతవా**
పల్లివాడ గ్రామాన్ని ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. మంగళవారం గ్రామంలో ఉన్న యువకులు ,విద్యావంతులతో మేధావులతో, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు అందరి సహకారంతో, అధికారుల సహకారంతో ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలో ఉన్న ప్రజల ఆరోగ్య రక్షణ దృష్టిలో ఉంచుకొని నిషేధిత గుట్కా, తంబాకు ఎవరైనా గ్రామంలో అమ్ముకుండా చూస్తానని, గ్రామంలో సిసి రోడ్లపై ట్రాక్టర్ విలుసులు ఎవరు ఉపయోగించరాదని సూచించారు. ప్రతిరోజు గ్రామ వ్యాప్తంగా చెత్త ట్రాక్టర్ వస్తుందని, ప్రజలు చెత్తను ట్రాక్టర్లో వేయాలని, ప్రతి వార్డు శుభ్రంగా ఉంచుకునే బాధ్యత ఆ వార్డు సభ్యులకు ఉంటుందని తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థలో ప్రతి వారం చొప్పున బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసే విధంగా ఏర్పాటు చేస్తానని, వారంలో రెండు రోజులు స్థానికంగా ఉన్న డాక్టర్ల సహకారంతో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్న అన్ని రకాల టెస్టులు నిర్వహించి వారి సహకారంతో ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని మండలంలో గ్రామానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత ప్రమాణాలతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలని యువకులు ముఖ్యంగా వివిధ రకాల కాంపిటేషన్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ కావడానికి గ్రామంలో మంచి లైబ్రరీ ఏర్పాటు చేసి వారికి కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉంచుతానని తెలిపారు.

## జీనియస్ విద్యార్థికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

**భువనగిరి రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య కళా కార్యక్రమంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని జీనియస్ పాఠశాలకు చెందిన ఐదవ తరగతి చదువుతున్న జి లక్ష్మి శ్రీకీర్తన పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కడంతో మంగళవారం పాఠశాలలో విద్యార్థినికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణ లత ఆధ్వర్యంలో నిర్వాహకులు అందజేసిన జ్ఞాపికను,ప్రశంస పత్రమును అందజేసి అభినందించారు. చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్ తోట శ్రీధర్ , వైస్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఏవో జి రవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సత్వరమే పూర్తి చేయాలి

**రామన్నపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త**
మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు త్వరితగతిన చేపట్టాలని డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో 100!! మేరకు ఇంటి పనులు వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, సర్పంచుల సహకారంతో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో ఆవుల రాములు, ఎం.పీ.వో రఫూఫ్ అలీ, ఏ.పీ.వో వెంకన్న గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



శబరి నగర్, భువనగిరిలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఘనమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడినట్లు ఆలయ చైర్మన్ అయిత రాములు, ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు తెలిపారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, వైకుంఠ ఉత్తర ద్వారా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ విష్ణుమూర్తి దర్శన భాగ్యం భక్తులకు కల్పించబడింది. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ కర కమలములచే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ విష్ణుమూర్తి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు 200 మందికి భిక్ష, సివిల్ స్వాములకు 200 మందికి అన్నప్రసాద వితరణ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి దిండి సత్యం, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింత రవీంద్ర, మంచాల రిషికేశ్, చీకటిమల్ల రాములు, అలాగే చందా మహేందర్, బల్లి సోమశేఖర్, చంద్రశేఖర్ తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్

**భువనగిరి రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా అక్షాంశ్ యాదవ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఇప్పటి వరకు డీసీపీగా బాధ్యతలు నిర్వర్తించిన అక్షాంశ్ యాదవ్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడంతో పోలీసులు, అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయ అభివృద్ధికి కృషి

**బీబీనగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



పాఠకుల సౌలభ్యం కోసం గ్రంథాలయాన్ని అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ వంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనం ఎంతో అవసరమని, విజ్ఞానం పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని అన్నారు. యువత కాకుండా గ్రంథాలయాలను సందర్శించి తమ మేధస్సును పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, సోమ శివ కాంగ్రెస్ నాయకులు రోడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

**మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. తెల్లవారుజామునే పవిత్ర స్నానం ఆచరించిన భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలకు బారులు తీరారు. శ్రీ వెంకటేశ్వర, శ్రీ రామ, ఆంజనేయ స్వామి సహా పలు వైష్ణవ ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అవంతీపురం కొండపై కొలువు దీరిన వెంకటేశ్వర దేవాలయంతో పాటు పట్టణంలోని హౌసింగ్ బోర్డు, మెయిన్ బజారు, ఈదులగూడలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయములో భక్తులు పోటెత్తారు. ధనుర్మాస ఉత్సవ ములలో భాగంగా శ్రీ కృష్ణ దేవాలయంలో గోదా, రంగనాయకులకు ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అవంతీపురం



దేవాలయంలో ఐ ఏ ఎస్ అధికారి శరత్, ఎం బీ ఐ నాయక్, ఆలయ చైర్మన్ తిపిరినేని శరత్ బాబు పద్మావతి, సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్ దంపతులు ప్రత్యేక పూజలు చేపట్టగా, పట్టణంలో మాజీ కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, ముదిరెడ్డి నర్సి రెడ్డి, చల్లా నాగమ్మ వెంకన్న దంపతులు, కాంగ్రెస్ నాయకులు పుట్టపాక శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలనుప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి

**ఎస్ ఐ క్రిష్ణయ్య**

**మాడుగులపల్లి, డిసెంబర్ 31ప్రభాత వార్త**



నూతన సంవత్సర వేడుకల పేరుతో అర్ధరాత్రి పూట రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు కాల్చడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితేతప్పకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, మద్యం మత్తులో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించినా, బైక్ సైలెన్సర్ సౌండ్లు, అనవసర హారన్ శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, రహదారులపై ట్రాఫిక్కు ఆటంకం కలిగించినా, ఎవరికీ ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, నిబంధన లను పాటిస్తూ వేడుకలను జరుపుకోవాలని, ప్రమాదకర పరిస్థితులలో డయల్ 100 కు కాల్ చేయాలనీ, మాడుగులపల్లి ఎస్ ఐ క్రిష్ణయ్య మండల యువతను, ప్రజలను కోరారు.

## మిర్యాలగూడ




## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

దామర చర్ల మండల పరిధిలోని నునావత్ తండా 33/11 కేవీ సబ్ స్టేషన్లో లోడ్ డైవర్షన్ పనులు పురస్కరించుకొని బుధవారం అన్ని ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు దామరచర్ల విద్యుత్ ఏ ఈ అబ్దుల్ హబీబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ కలిగే విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సర్పంచ్ సైదిరెడ్డి ని అభినందించిన ఎం పి రఘువీర్ రెడ్డి

**మాడుగులపల్లి, డిసెంబర్ 30ప్రభాత వార్త**



స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇటీవల గెలుపొందిన పూసల పాడు గ్రామ సర్పంచ్ పాల్వాయి సైదిరెడ్డి ని, ఉప సర్పంచ్ నడ్డి క్రిష్ణ లను శాలువాతో సన్మానించిన నల్లగొండ ఎం పి కుందూరు రఘువీర్ రెడ్డి. ఈ సందర్భంగా మండలంలోని కుక్కడం గ్రామం నుంచి పూసల పాడు వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని, దానిని పునరుద్ధరించి, బి టీ రోడ్డును వేయాలని నూతన సర్పంచ్ పాల్వాయి సైదిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు శేపూరి సత్యనారాయణ, మండడి శ్రీధర్ రెడ్డి, దైద క్రిష్ణ, కొర్ర పీడిత రాం బాబు, తరి పరమేష్ జెర్రీ పోతుల కోటేష్ తదితరులున్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి ఎం పి కుందూరు రఘువీర్ రెడ్డి



**మాడుగులపల్లి, డిసెంబర్ 30ప్రభాత వార్త**

యువత రాజకీయాల లోకి, రావాలని, సమాజం పట్ల, సమస్యల పట్ల, ప్రజల అవసరాల పట్ల, స్పష్టమైన అవగాహన కలిగి, సేవ చేయాలనే తపన కలిగిన యువత, యుక్త వయసులోనే రాజకీయాల్లోకి రావాలని, సమాజ నిర్మాణం లో భాగస్వాములు అయ్యేందుకు, గ్రామ స్థాయి నుంచి ఎదగాలని, ఈ సందర్భంగా అభంగా పురం గ్రామ పంచాయతీ ఎన్నికలలో యువకుడు చిలిపిరెడ్డి సుఖేందర్ రెడ్డి అతి పిన్న వయస్సులో వార్డు సభ్యుడిగా గెలిచి తోటి యువతకు ఆదర్శంగా నిలిచిన సందర్భంగా అభినందించారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 30 (ప్రభాత వార్త)**



న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అర్వపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్సై ఈట సైదులు హెచ్చరించారు. మంగళవారం అర్వపల్లి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ నర్సింహ, డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండల ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే ఆనందంగా జరుపుకోవాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సాయంత్రం 6 గంటల నుంచి మొబైల్ వ్యాన్ టీమ్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులు, రోడ్లపై ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## నేడు మిర్యాలగూడలో సంగీత విభావరిని విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ సాయి స్విమ్మింగ్ పూల్ ఓపెన్ ఆడిటోరియంలో శ్రీ దుర్గా ఆర్ట్స్ మిర్యాలగూడ సమర్పణలో స్వరలహరి సంగీత విభావరిని ఈనెల 31 రాత్రి 6 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ దుర్గా ఆర్ట్స్ కళా సంస్థ నిర్వాహకులు రమణ కుమార్ దాసరాజు తెలిపారు. తెలుగు చిత్రాలలోని కొత్త పాత పాటలను గాయనీ గాయకులు 6 గంటల పాటు ఆలపిస్తారని గుంటూరు హైదరాబాద్ నాగార్జునసాగర్ మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి గాయనీ గాయకులు పాల్గొంటారని తెలిపారు. డా. పసుపులేటి సుజాత, శైలజ, సరస్వతి, పరమేశ్వరి, ఊర్మిళ, కందుకూరి సుదర్శన్, పున్నారావు, శ్రీనివాస చారి, శివకోటిశేఖర్, ఆర్. వి ప్రతాప్ లు పాల్గొని అలరించనున్నారని, ఈ సంగీత విభావరికి ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని రమణ పేర్కొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**బరాకత్ గూడెం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం**

**మునగాల, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

: మునగాల మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు స్వామివారు ఎంతో విశిష్టత కలిగిన ఉత్తర ద్వార దర్శనం గుండా భక్తులకు దర్శనం ఇవ్వగా మునగాల మండలంతో పాటు సూర్యాపేట జిల్లా నల్గొండ, ఖమ్మం, కృష్ణ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వేలాదిగా భక్తులు తరలిరావడంతో దేవాలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయింది. దేవాలయ ప్రాంగణంలో క్యూ లైన్ లో భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మంగళవారం వేకువ జాము నుండి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో వేలాదిగా భక్తులు చేరుకోగా రోజంతా కిక్కిరిసిన భక్తులతో దేవాలయ ప్రాంగణం కోలాహలంగా మారింది, ఈ సందర్భంగా స్వయంభుగా వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ట్రాఫిక్ ఎలాంటి యంత్రం కలగకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్ల గురవయ్య, దేవస్థాన కమిటీ అధ్యక్షులు పోలిశెట్టి శ్రీను వాస్, ఆలయ అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు, ప్రశాంత్ గ్రామస్తులు మోహన్ రావు, బాబు , సతీష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి

### భక్తులకు ప్రత్యేక ఉత్తర ద్వార దర్శనం........

### గోవింద నామస్మరణలతో మార్మోగిన ఆలయం

**నేరేడుచర్ల డిసెంబర్ 30 ప్రభాత వార్త** నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను నిర్వహించారు, భక్తులకు ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారా దర్శనాన్ని కల్పించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజ, నరసింహల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను ఆలయం చుట్టూ పల్లకి సేవ నిర్వహించి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, లలిత సహస్రనామాలు, తిరుప్పావై 15వ పాశురం పఠించి, పుష్పార్చన పూజలు చేశారు, భక్తులు వేకువ జాముననే సాంప్రదాయ దుస్తులు ధరించి పల్లకి సేవలో , ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు, భక్తులు భక్తి పారవశ్యంలో పరవశించిపోయారు, ఆలయం లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది, ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రతినిత్యం నిర్వహించే శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞాన్ని నిర్వహించారు, స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారుముక్కోటి ఏకాదశి మూడు కోట్ల ఏకాదశు లతో సమానమైన పవిత్రత సంతరించుకుందని, ముక్కోటి ఏకాదశి నాడే హల హలం అమృతం రెండు పుట్టాయి శివుడు



హాలాహలం మింగాడని, మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునుడికి ఇదే రోజు బోధించాడని విశ్వాసం, ఆలయాలు తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు భక్తులు బారులు తీరి దర్శనం చేసుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి తాటికొండ వెంకటరెడ్డి, పొనుగోటి జంగారావు, జెట్టి వెంకన్న తదితరులు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారవేత్తలు అధికారులు , స్థానిక ప్రముఖులు ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని దర్శించుకున్నారు

# రైతు కూలీలకు కార్మికులకు ఉపయోగం లేని చట్టాలు

### సిపిఎం పార్టీకి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి



**నేరేడుచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు కూలీలకు కార్మికులకు మహిళలకు ఎలాంటి ఉపయోగము లేని చట్టాలు చేస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు,మంగళవారం నేరేడుచర్ల లో పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం నేత కామ్రేడ్ దామినేని బోసు 42వ వర్ధంతి సభ లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శ్రామిక వర్గాన్ని రైతులను కూలీలను మహిళలను విస్మరిస్తుందని సంపదకు కారణమైన శ్రామిక వర్గం రైతులు కూలీలు నేడు అనేక కష్టాలపాలై వీధిన పడే పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కార్పొరేట్ సంస్థలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. నేడు రాజకీయాలలో ఓట్లు సీట్లు కూడా చట్టసభల్లో నేడు 50 కోట్లు ఖర్చుపెట్టిన వ్యక్తి ఎమ్మెల్యేగా 100 కోట్లు ఖర్చుపెట్టిన వ్యక్తి ఎంపీగా చలామణి అవుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రం ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పులో ఉందని దేశంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 200 లక్షల కోట్ల అప్పులో ఉందని ప్రభుత్వాలు తక్కువ జనాభా ఉన్న వారి ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందని కార్పొరేట్ శక్తులకు కొమ్ముకోస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతంచిన వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, వాసా పల్లయ్య తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొనుగోటి జంగారావు జిల్లా కమిటీ సభ్యులుకందగట్ల అనంత ప్రకాష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ లీల రామ్మూర్తి కుంకు తిరుపతయ్య అనేగంటి మీనయ్య ఎస్.కె ఆఫీజ్ పాతూరి శ్రీనివాసరావు కట్టి మధుబాబు మామిడి నాగ సైదులు గుర్రం ఏసు, లింగయ్య, సట్టు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చిన నరసింహుడు

### మట్టపల్లి కి పోటెత్తిన భక్తులు. ఘనంగా లక్ష ఆరెపత్రి పూజ.

**మఠంపల్లి. డిసెంబర్30 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహుడు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు రెండు తెలుగు రాష్ట్రాల లోని వివిధ ప్రాంతాల నుండి సోమవారం సాయంత్రానికి వేలాదిగా భక్తులు మట్టపల్లి కి చేరుకొని మంగళవారంఉదయం శ్రీ స్వామివారి ని వైకుంఠ ద్వార దర్శనం ద్వారా దర్శించుకుని తరించారు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు స్వామివారిని దర్శించుకునేందుకు ఎటువంటి ఆటంకం లేకుండా క్యూలైన్ల ను ఏర్పాటు చేసి స్వామివారిని అందరూ దర్శించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఆలయ పాలకవర్గం వారు ఆలయంలో ప్రాతః కాలం నుండి విశేష అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాల ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం లక్ష ఆరెపత్రి పూజ కార్యక్రమంలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారుగరుడ వాహనంపై గ్రామ పురవీధుల్లో కన్నుల పండుగ గ్రామోత్సవాన్ని నిర్వహించారు ఇంటి కార్యక్రమానికి ప్రత్యక్ష వ్యాఖ్యాతలుగా సంస్కృత సోదరులు కొడవగంటి శ్రీనాథ శర్మ, మహదేవ శర్మలు వ్యవహరించారు.ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలిరావడంతో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలకవర్గం వారు మంచినీటి సౌకర్యం అల్పాహారం ఏర్పాటు చేశారు అంటువ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ సిబ్బందితో ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు హుజూర్నగర్ సిఐ చరమంద రాజు మఠంపల్లి ఎస్సై బాబు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఆర్టీసీ వారు అటు ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు వివిధ కులాలకు చెందిన అన్నదాన సత్రాలలో స్వామివారిని



దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు సత్ర నిర్వాహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు శుక్రవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సంగీత విభావరి భక్తి విభావరి కార్యక్రమాలను భక్తులు వీక్షించే విధంగా ఏర్పాటు చేశారు మట్టపల్లి ఆలయంతో పాటు మండల వ్యాప్తంగా దేవాలయాలకు వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో తెల్లవారుజామున 5 గంటల నుండి స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు వందలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకునిగ్రామోత్సవకార్యక్రమంలో పాల్గొన్నారు నాయుడు సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజ ఆలయంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయ్ కుమార్ ఆలయ కార్యనిర్వాహణాధికారి బి. జ్యోతి అర్చకులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు




# విద్యావైజ్ఞానిక ప్రదర్శనకు తరలివెళ్లిన విద్యార్థులు

నేరేడుచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త



హుజూర్ నగర్ వివిఎం ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే జిల్లాస్థాయి బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు నేరేడుచర్ల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము ప్రదర్శించబోయే సైన్స్ ప్రయోగాల పరికరాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో వెళ్లారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనశాలలో విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన నూతన ఆవిష్కరణలను రెండు రోజులు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సైన్స్ ప్రయోగాలు, వివిధ రకాల కాలుష్యం, భూతాపం, వాతావరణ విపత్తులు తదితర అంశాల పట్ల శాస్త్రీయ అవగాహన పెంచుకునే వీలవుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరాములు, కట్టా వెంకటశ్వరరావు, మాధవి, వెంకటరెడ్డి, యాదగిరి, వినోద్, లాల్సాహెబ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# పులగం బండ తండాలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

### ........సర్పంచ్ మంగమ్మ



**నేరేడుచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త** పులగంబండ తండాలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యమని అగ్రామ సర్పంచ్ బానోతు మంగమ్మ అన్నారు. మంగళవారం గ్రామంలోని రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. రహదారుల వెంట ఉన్న పచ్చి మొక్కలను తొలగించడంతో పాటు, డ్రైనేజీల్లో పేరుకపోయిన మురుగును తొలగిస్తామని, వీధి లైట్లు వెలిగే విధంగా చూస్తానని అన్నారు. ఆమె వెంట వార్డు మెంబర్ బానోతు రంగమ్మ ఉన్నారు.

# వైకంఠధామం అభివృద్ధికి 50వేలు విరాళము



**మేళ్ళచెరువు డిసెంబర్30 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మేళ్ళ చెరువులో గల హిందూ శ్మశాన వాటిక వైకుంఠధామములో సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి చేసేందుకు వైకుంఠధామం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరిగెల పోలిరెడ్డికు స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి 50వేలు రూపాయల నగదు విరాళంను అందజేసారు. వైకుంఠధామం అభివృద్ధి కార్యక్రమాలకు సహాయసహకారములు అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో 1200 మంది రైతుల ఆత్మహత్య

**కుటుంబాల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది....**

**మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.....**



**రాజాపేట డిసెంబర్ 30 ప్రభాతవార్త** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రజలను అరిగోస పెడుతూ పాలన కొనసాగిస్తున్నారని, రాష్ట్ర సాధన మాదిరిగా ప్రజలు మరోసారి ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు టిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇవ్వనున్నట్లు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేట లోని అతిధి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతుల పట్ల కెసిఆర్ అక్షయ పాత్రలా ఉండగా ప్రస్తుత ప్రభుత్వం రైతులను అడుగడుగునా మోసం చేస్తున్నారన్నారు. ప్రజలను వంచిస్తున్న పాలన ప్రజా పాలన అని ఎద్దేవా చేస్తూ నాలుగు రోజులు పడిగాపులు కాసినా ఒక యూరియా బస్తా కూడా రైతులకు లభించడం లేదన్నారు ఇప్పటికీ రాష్ట్రంలో 1200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆ కుటుంబాల ఉసురు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగులుతుందని శాపం పెట్టారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 50 శాతం సర్పంచ్ స్థానాలు టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోగా వచ్చే పార్టీ గుర్తుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓటర్లు బొంద పెడతారని జోస్యం. చెప్పారు. రాజాపేట మండలంలో గతంలో మంజూరి అయిన పనులను చేయకుండా జాప్యం చేయడం సమంజసం కాదన్నారు. ఆరు నెలల్లో సాగునీరు అందిస్తానని చెప్పిన ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రెండు సంవత్సరాలు దాటిన పట్టించుకోకపోవడం పట్ల రైతులపై ఉన్న కపట ప్రేమ తెలుస్తోందన్నారు. రైతులను ఇబ్బంది పెట్టి వారి అవసరాల నుండి తప్పించుకునే టెక్నాలజీలను ప్రభుత్వం అమలులోకి తీసుకురావడం మూర్ఖత్వమని గొంగిడి సునీత విమర్శించారు. ప్రజా సమస్యల పట్ల రాజాపేట లో త్వరలో ప్రజా రైతు ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు ఆమె చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ప్రజా సమస్యలు తీర్చలేక చేతులు కట్టుకొని నిలిచావాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం టిఆర్ఎస్ సర్పంచులు నిత్యం పోరాటం చేస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎర్ర గోకుల జస్వంత్,పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, సర్పంచులు పల్లె సంతోష్ గౌడ్, బొడ్డు భాస్కర్, జన్నపల్లి బాలరాజు రెడ్డి, నాయకులు మంత్రాల సుమన్, కటకం వెంకటేష్, రాణి దేవి దేవుల రెడ్డబోయిన రాజు తదితరులున్నారు.

# రాజపేటలో ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల

**రాజాపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త**





రాజపేట లో మంగళవారం జరిగిన ముక్కోటి ఏకాదశి వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి లు వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సప్త ద్వారాల గుండా ఆలయంలోకి ప్రవేశించిన బీర్ల ఐలయ్య శ్రీ సీతారాముల మూర్తులను దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలు అనంతరం వేద ఆశీర్వచనం చేసి ప్రత్యేక పూలమాలన స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఇంజ మహేష్, తదితరులున్నారు. పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి: రాజాపేట మండలంలోని పాము కుంట రాజాపేట గ్రామాలలోని ఆలయాల్లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రాజపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ముక్కోటి ఏకాదశి పూజలో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సప్త ద్వారాల గుండా ఆలయంలోకి ప్రవేశించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలు గావించి ఆశీర్వచనం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ,, రాజాపేట మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు బెడిద వీరేశం, ఎర్ర గోకుల జస్వంత్, సర్పంచులు పల్లె సంతోష్ గౌడ్, జెన్నపల్లి బాలరాజు రెడ్డి, బొడ్డు భాస్కర్, మాజీ సర్పంచులు మాడత్ రాణి,, దేవి , కటకం వెంకటేశం ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించండి,

**ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య కు టియుడబ్ల్యూజె బీ143 వినతి.**

**252 జీవో సవరణకు కృషి చేయాలని వినతి.**

**జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించాలన్న విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య.**

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 30,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో వారి తరపున గళం వినిపించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య టియుడబ్ల్యూజె బీ143 యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణల ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు విప్ ఐల్లయ్య ను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు. జీవో 252 సవరణపై ప్రధాన విజ్ఞప్తి. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న నిబంధనల ప్రకారమే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా జీవోను సవరించాలని కోరారు. ముఖ్యంగా ఫీల్డ్ జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు కూడా ఒకే రకమైన కార్డులు ఇవ్వాలని, అక్రిడిటేషన్ల జారీలో విధిస్తున్న కోతలను వెంటనే తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇళ్ల స్థలాల అంశంపై చర్చ.ఆలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, ఇప్పటివరకు స్థలాలను చూపించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్.జర్నలిస్టుల విన్నపాలపై ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే బొమ్మలరామారం మండల విలేకరులకు స్థలాలు కేటాయించామని, మిగతా మండలాల జర్నలిస్టులకు కూడా త్వరలోనే స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. అలాగే జీవో 252 సవరణ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అసెంబ్లీ వేదికగా జర్నలిస్టుల సమస్యలపై ఖచ్చితంగా గళం వినిపిస్తానని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూడిద శ్రీహరి, కేతావత్ తిరుపతి నాయక్ , సొల్లేటి గోవర్ధనాచారి విజయ, చెనాజు శేఖర్ , బబ్బూరి గిరి గౌడ్, బబ్బూరి రంజిత్, చిన్నం బాలరాజు, పాండురాజు కమలాకర్, బానోతు చక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరి గుట్ట వార్త

# తడి-పొడి చెత్త సేకరణ

**ఆలేరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి రోజూ ఉదయం ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటి వద్ద నుంచి తడి-పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామంలోని అన్ని వార్డుల్లో చెత్తతో పాటు పిచ్చి మొక్కలను తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు చెత్తను రోడ్లపై లేదా బయట వేయకుండా, తమ ఇంటి వద్దకు వచ్చే ట్రాక్టర్లలోనే చెత్తను వేయాలని సూచించారు. మన గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచుకోవాలంటే ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గద్దం ఇస్తారి, వార్డు సభ్యులు పోతారం కనకయ్య, కొత్తపల్లి రేణుక, చౌడబోయిన లావణ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, పంచాయతీ సిబ్బంది మహేష్, విబికె ఎన్ మంజుల, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వెలుగుచుక్క :ఎస్ఎఫ్ఐ

**ఆలేరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



ఎస్ఎఫ్ఐ అంటే పోరాటాల వెలుగుచుక్క అని, స్వాతంత్రం-ప్రజాస్వామ్యం-సోషలిజం అనే లక్ష్యాలతో గత 56 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో విప్లవ వీరుడు భగత్ సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఎస్ఎఫ్ఐ, సెంట్రల్ యూనివర్సిటీల్లో జరుగుతున్న విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఘన విజయాలు సాధిస్తూ ముందంజలో ఉందని తెలిపారు. ఎంతో మంది ప్రముఖ రాజకీయ నాయకులు ఎస్ఎఫ్ఐ నుంచి ఎదిగి వచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మామిడాల సంపత్, కుమార్, రాజేష్, విక్రమ్, రాజు, వెంకటేష్, రామ్ చరణ్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్

**తుర్కపల్లి ,డిసెంబర్ 30 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సోమల వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కసిర బోయిన కవిత, నాజీర్, ఐకెపి ఎపిఎం రమణ, సీసీలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ కాల్వలాద్వారా నిరంతరాయంగా యాసంగి పంటకు నీళ్ళివ్వాలి

తుంగతుర్తి. డిసెంబర్ 30. (ప్రభాత వార్త)
పంటకు రైతాంగానికి ఎస్సారెస్పీ కాలువ ద్వారా వారబంది పద్ధతి కాకుండా ఒక నెల రోజులు నిరంతరాయంగా నీళ్లు విడుదల చేయాలనీ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు నిరందాలి అంటే వెంటనే అధికారులతో స్థానిక ఎమ్మెల్యే సామేల్ మాట్లాడి నిరంతరం నీళ్ళిచ్చి పంటలు పండే విధంగా చర్యలు చేపట్టాలనీ అన్నారు.మొదటి రోజునుండేవారబంది పద్ధతి లో విడుదల చేస్తే చివరి కాల్వ దాకా నీరు వెళ్ళదని. ఎంతో మంది రైతాంగం ఎలాంటి ఆధారం లేకుండా పూర్తిగా కాల్వ మీద ఆధారపడే పంట పొలాలు సేద్యం చేశారని. వారాందరిపంట కాపాడబడాలి అంటే ఒక నెల రోజులైనా నిరంతరం నీళ్ల విడుదల చేసిన తరువాత వారబంది ఇస్తే పంటలు ఎండిపోకుండా చేతికోస్తాయని అన్నారు. అలా చేయని యెడల పంటలు చివరి దశలో ఎండి పోయే ప్రమాదం ఉంటదని అన్నారు.ఐకెపికేంద్రాల ద్వారా సన్న ధాన్యం



ఖరీదు చేసిన ప్రభుత్వం నెల రోజులు దాటినా రైతాంగానికి బోనస్ డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం నిరక్ష్యంగా ఉందని అన్నారు. సంబంధిత మంత్రి ప్రకటన చేసిన విధంగా పనులు కావడం లేదని అన్నారు. గతంలో కెసిఆర్ పాలనలో ఎస్ ఆర్ ఎస్ పి కాలువల్లో సంవత్సరానికి తొమ్మిది నెలలు నీరు నిండుగా పారేదని. ఏ ఒక్కరోజు కూడా రైతాంగం నీరు రాదేమో పంట ఎండిపోతాదేమో అనే ఆలోచన ఉండేది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల కాలంగా రైతాంగానికి అన్ని కష్టాలే వచ్చాయని అన్నారు . ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు కొండగడుపుల నాగయ్య, గుగులోతు వీరోజీ నాయక్ ,గోపగాని వెంకన్న, అఖిల్

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ సూర్య క్షేత్రంలో భక్తుల సందడి

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 30(ప్రభాత వార్త)
ఓం నమో భగవతే సూర్యయనమః అఖండ జ్యోతి స్వరూపుడైన శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని భక్తుల సందడి నెలకొంది. ముక్కోటి ఏకాదశి పవిత్రతను గుర్తు చేస్తూ తెల్లవారుజామునుంచి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాపులారా రజిత



జనార్ధన్ స్వామి, గణపురం నరేష్ ఇంద్రారెడ్డి, అర్చకులు భీమ్వాటి అంకితం పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనం చేస్తే పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## జిల్లాలో పోలీసు విస్తృత తనిఖీలు


శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలు సహకరించాలి



సూర్యాపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:
ప్రజలకు రక్షణ కల్పించడం, పండుగలా సమయంలో నిఘా ఉంచడం, అక్రమ రవాణా నిరోధించడం లో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం సూర్యాపేట పట్టణంలో కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో, రద్దీ ప్రాంతాలు, ఫ్లై ఓవర్స్, దేవాలయాలు, కూరగాయల మార్కెట్, ముఖ్యమైన వాణిజ్య సముదాయాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు, బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ, జిల్లా పోలీస్ హై సెక్యూరిటీ విభాగం తనిఖీల్లో పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలని కలుపుతూ ప్రధాన జాతీయ రహదారిపై రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేట పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు, శాంతిభద్రతల రక్షణలో ప్రజలు పోలీసులతో సహకరించాలి. గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదర్ధాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొని బస్సులు, అనుమానిత వస్తువులు, ప్రయాణికుల బ్యాగులు తనిఖీలు చేయడం జరిగినది.ఈ తనిఖీల్లో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ, ఆర్ఎస్ఐ అశోక, ఆర్ఎస్ఐ అన్వర్ రెహమాన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

మోతె డిసెంబర్ 30 ప్రభాత వార్త.



..మోతె మండలం లోని మామిళ్లగూడెం గ్రామంలోని సీతారామ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ముక్కోటి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారు భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఉత్తర ద్వార దర్శనంతో పాపాలు తొలగి సుఖశాంతులు చేకూరుతాయని ఆలయ అర్చకులు హరీష్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామస్తులు, భక్తులు ,పాల్గొన్నారు

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

నూతనకల్..డిసెంబర్ 30 ప్రభాతవార్త..



. గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ని ఒకటి రెండు మూడు వార్డులలో త్రాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికితేవడంతో శివాలయం వద్ద ఉన్న బోరుకు విద్యుత్ మోటార్ ను ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరితాసుధీర్ రెడ్డి వార్డు సభ్యులు ఉప్పుల వీరయాదవ్ బండపల్లి సురేందర్ దానబోయిన మంగమ్మ కనకం వెంకటమ్మ గ్రామస్తులు కాసా రవికుమార్ యాస పుల్లారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సూర్యాపేట వార్త



## స్థలదాతకు సన్మానం

తుంగతుర్తి . డిసెంబర్ 30. (ప్రభాత వార్త)



గొట్టిపర్తి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం కోసం సుమారు 200 చదరపు గజాలు ఇంటి స్థలాన్ని గ్రామపంచాయతీకి దానాపూర్వకంగా వ్రాసి ఇచ్చినందుకు మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి సోమన్నను మర్యాదపూర్వకంగా మంగళవారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న మాజీ సర్పంచ్ సంద వెంకన్న మాజీ ఎంపిటిసి కేతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు యువజన నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి

తుంగతుర్తి . డిసెంబర్ 30. (ప్రభాత వార్త)



కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూజారి కాటూరిరామాచార్యులు,భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్సయాపల్లి బీఆర్ఎస్ లో క్రమశిక్షణ చర్య

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 30 (ప్రభాత వార్త)
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు పర్సయాపల్లి గ్రామపంచాయతీకి చెందిన పుప్పాల శేఖర్, కదారి కరుణాకర్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేసినందున బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మిర్యాల వెంకన్న, మండల నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, కొప్పుల భరత్ రెడ్డి, బొడ్డు రామలింగయ్య యాదవ్, పి. యుగంధర్, మన్నే సింహాద్రి, రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

## అకాల మృతి.. కుటుంబానికి తోటి మిత్రుల అండ

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 30 (ప్రభాత వార్త)



మండల పరిధిలోని కుంచమర్తి గ్రామానికి చెందిన అలుగుబెల్లి జాన్ రెడ్డి ఇటీవల అకాలంగా మరణించడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 1994–95 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన జాన్ రెడ్డి తోటి మిత్రులు మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మిత్రబృందం, తమ తరఫున రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టసమయంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన ఈ చర్యను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బరికె శ్రీనివాస్, పెసర సైదిరెడ్డి, పూర సంపత్ కుమార్, బింగి వెంకన్న, దావుల మల్లికార్జున్, కమ్మంపాటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**చౌటుప్పల్, డిసెంబర్, 30 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో స్వయంభు ఆది మహా విష్ణువు దేవాలయంల వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉత్తర వైకుంఠ ద్వార దర్శనమం, లక్ష్మీ, హనుమాన్, మూల మంత్ర మహోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సహిత ఆదిమహావిష్ణు స్వామి వారి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. వేడకల్లో ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, చౌటుప్పల్ ఎంపిపి పి.మధుసూదన్‌రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, ఇన్స్పెక్టర్ మన్మదదకుమార్, ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్, సర్పంచు సురుగు గౌరీ శ్రీనివాస్‌గౌడ్, గాలి గోపురం దాత బొక్క బీంరెడ్డి, బూడిద యుగేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

**శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలో వలిగండ రోడ్డులోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ స్వామి దేవాలయంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశమి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పూల పందిళ్లు, కొబ్బరి, అరటి తోరణాలతో అలంకరించారు.స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు



ఉదయం 3 గంటల నుంచి రాత్రి పొద్దు పోయేంత వరకు పెద్ద సంఖ్యలో చలిని సైతం లెక్క చేయకుండా బారులు తీరి దర్శించుకున్నారు. ఆలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ కమిటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్‌రెడ్డి, ఊదరి శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, ఎలుకరాజు మల్లేశం, శ్రీనివాస్‌గౌడ్, ఆరుట్ల లింగస్వామి, ఊదరి యాదయ్య, మారయ్య, నకరకంటి శ్రీశైలం, చెవ్వగోని మహేష్, టి.మల్లేశం, ఉయ్యాల పల్లివి, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ సభ్యులు బత్తుల శ్రీశైలం, గుజ్జుల సురేంరద్‌రెడ్డి, మంచికంటి భాస్కర్‌గుప్తా, బత్తుల విప్లవ్‌కుమార్, మేడిశెట్టి సతీష్, గట్టు పవన్, కాసుల వెంకటేశం, జక్కర్తి శేఖర్, నల్ల గణేష్ తదితరులున్నారు.




## ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూజలు

**.సూర్యాపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

:శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లోఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయని ఆలయ ధర్మకర్త( చైర్మన్)అ్ననతుల గణేష్ రామలింగయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లోని ,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ సీతా సమేతారామ లక్ష్మణులు కొలువు తీరి ఉన్నందున వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు.దేవాలయం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. దేవాలయం లో ఏడు ద్వారాలు ఏర్పాటు చేయడం తో భక్తులు స్వామి వారి నీ దర్శించుకున్నారు. ఈ పూజలో దేవాలయ ధర్మకర్త లు సూర్యానారాయణ, సందీప్, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, భరత్, వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధాన అర్చకులు రెంటల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో చౌటుప్పల్ యువకుడు గుండెపోటుతో మృతి

**చౌటుప్పల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గోశిక యశ్వంత్ కుమార్ (33) అమెరికాలో గత శనివారం తెల్లవారు జామున గుండెపోటుకు గురై మృతి చెందాడు. కుటంబ సభ్యులు, స్నేహితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్‌కు చెందిన గోశిక వెంకటేశం–గాయత్రి దంపతులకు నలుగురు కుమారులు. యశ్వంత్‌క ుమార్ రెండోవాడు. అమెరికాలోని డల్లాస్‌లో స్నేహితులతో కలిసి నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవాడు. మృతుడికి హైద్రాబాద్‌లోని ఈసీఐఎల్‌కు చెందిన ఓ అమ్మాయితో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 21న పెళ్లి చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో మృతుడు ఉద్యోగం చేస్తూ ఇండియాకు జనవరిలో వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుంటున్నాడు. గత శనివారం తెల్లవారు జామున గుండెపోటుకు లోనై నిద్రలోనే మృతి చెందాడు. ఈ విషయాన్ని మృతుని స్నేహితులు ఇండియాలోని కుటుంబ సభ్యులకు స్నేహితుల ద్వారా ఫోన్‌లో తెలుపగా ఒక్క సారిగా తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. చేతికి అంది వచ్చిన కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు ప్రతి ఒక్కరిని కంఠతడి పెట్టించింది. పెళ్లి బాజాలు మ్రోగాల్సి న ఇంట చావు బాజా మ్రోగాల్సి రావడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అమెరికా నుంచి మృతదేహం ఇండియాకు వచ్చేందుకు గురువారం అవుతుందని మృతుని బంధువులు తెలిపారు.

## దివీస్ ఉచిత వైద్య శిబిరాలు

**చౌటుప్పల్, డిసెంబర్, 30 ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పలువురు ఉపాధ్యాయులు కోరారు. మున్సిపాలిటీలోని బిసి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, తాళ్లసింగారంలోని మండల పరిషత్ పాఠశాలల్లో మంగళవారం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 150 ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో డా॥జయంత్, శివ, ఉపాధ్యాయులు సుజాత, లక్ష్మీ, వైద్య సిబ్బంది, దివీస్ ప్రతినిధులు ఎస్.సాయికృష్ణ, జె.శివకృష్ణ తదితరులున్నారు.

## నరసింహ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 30 (ప్రభాత వార్త)**



జాజిరెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ ృ నరసింహ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పుష్పాలంకరణతో సుందరంగా అలంకరించగా, తెల్లవారుజామునుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డి రాజేందర్ రెడ్డి, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి సహా భక్తులు ఉత్సాహంగా స్వామివారి దర్శనంలో పాల్గొని పుణ్యఫలం పొందారు.

## భక్తులను కనువిందు చేసిన నృత్య ప్రదర్శన

**మునగాల,డిసెంబర్ 30, ప్రభాతవార్త**

:మండల పరిధిలోని బరాకత్ గూడెంలో చిన్నారుల నృత్య ప్రదర్శన భక్తుల కనువిందు చేసింది.ముక్కోటి ఏకాదశి సందర్భంగా నాట్యగురువు తిరుపతి స్వామివారి బృందం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాద్రి వేంకటేశ్వర స్వామి వారి ఉత్తరద్వార దర్శనం లో శ్రీ తన్వి నటరాజ్ నృత్య పాఠశాల నిర్వాహకులు నాట్యగురువు తిరుపతి స్వామి వారి విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన తో బరకత్ గూడెం లో భక్తులకు వారి నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.ప్రత్యేక ప్రదర్శనలతో పాటు "అన్యమయ భక్త రామదాసు కీర్తనలు"ప్రదర్శించారు. స్వామివారి అలంకారాలతో అలంకరించబడిన పిల్లలు చేసిన ప్రదర్శనల పట్ల అభినందనలు తెలిపారు. ఈ బృందాన్ని సర్పంచ్ చల్లా గురవయ్య ఆలయ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్ గ్రామ పెద్దలు షీల్డ్ మెమెంటోల తో సత్కరించారు.ఈ ప్రదర్శించిన చిన్నారులు,.అక్షయ ,తన్వి ,వాణి, హాసిని ,ఉద్విత ,దార్శిక ,రక్షి త, హర్షిత ,శ్రేష్ఠ.,కుసుమ,శ్లోక, నాగనిత్యశ్రీ ,యువాన్ష, లౌక్య, తీర్థ , మనోజ్ఞ పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో హద్దులు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

**..మోతె..డిసెంబర్ 31 ప్రభాతవార్త.**



..నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హద్దులు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై అజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియ ుతంగాజరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రహదారులపై వెళ్తున్న వారిని ఇబ్బందులకు గురిచేసే చర్యలను సహించబోమని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష ్యంగా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని తెలిపారు.

## మండల అభివృద్ధి అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

**నూతనకల్.. డిసెంబర్ 30 ప్రభాతవార్త.**

.మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ జటంగి నాగలక్ష్మి ృ గణేష్ యాదవ్ మండల అభివృద్ధి అధికారిని



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాల ువాలతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత ఎంపీ ఓ శశికళ పంచాయతీ కార్యదర్శి సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా ధ్యేయం

**నూతనకల్... డిసెంబర్ 30 ప్రభాతవార్త,..**



. గ్రామ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని సర్పంచ్ జటంగి నాగలక్ష్మి ృ గణేష్ యాదవ్ అన్నారు మంగళవారం పాటి మీది వీధులలో గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న మురికి కాలువ తో గ్రామస్తులు ఇబ్బంది పడడంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా గెలిచిన వెంటనే పనులు ప్రారంభిస్తామని వార్డు సభ్యులకు తెలిపారు గెలిచిన వెంటనే వార్డులో ఉన్న సమస్యలను తన సొంత ఖర్చులతో పరిష్కరించినట్లు వారు తెలిపారు వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించినందుకు వార్డ్ సభ్యులు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కట్టంగూర్ లో వైభవంగా ముక్కోటి ఏకాదశి

కట్టంగూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా తెల్లవారుజామున స్వామి వారి ఉత్సవ మూర్తులను పురవీధుల లో ఊరేగించారు. అనంతరం భక్తులు ఉత్తర ద్వారం గుండా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఉత్సవ మూర్తులకు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ,శశిరేఖ, రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యం లో పంచామృత అభిషేకాలు, పుష్పార్చనలు చేశారు. అనంతరం వార్షిక ఏకాదశి సప్తమ మహా యజ్ఞం, పూర్ణాహుతి జరిపారు. తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. అనంతరం సామూహిక విష్ణు సహస్రనామం పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మీలా వేణుమాధవ్, పావని, కడవేరు మల్లికార్జున్, కృష్ణవేణి, రెడ్డిపల్లి సైదులు, సైదమ్మ, కొంపెల్లి లక్ష్మయ్య, మంగమ్మ, చేగోని సైదులు లక్ష్మి, పోగుల చంద్రయ్య పూలమ్మ దంపతులు బండారు అరుణ్ కుమార్, కోమటి భాస్కర్, కాపుగంటి గోపి, కొల్లూరి శివ, వొరుగంటి రమేష్, గుండు రూప, గుడిపాటి పద్మ, ఈపూరి ధనలక్ష్మి, ఈపూరి రమ్య, అండాలు, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవ అభినందనీయం

కట్టంగూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త,



లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సేవలు అభినందనీయమని ప్రాథమిక వైద్యాధికారి బి.శ్వేత అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేష నల్ అధ్యక్షుడు ఏపీ సింగ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం 150 మంది రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్వేత మాట్లా డుతూ పేద ప్రజలకు, ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు లయన్స్ క్లబ్ ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, బసవోజు వినోద్ కుమార్ , రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు మల్లికార్జున్, మంగదుడ్ల శ్రీనివాస్, గోషిక ఉమాపతి, నకిరేకంటి శంకర్, ఆకవరం బ్రహ్మాచారి, బొడ్డుపల్లి వెంకన్న, జిల్లా ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన వీరారెడ్డిపల్లి విద్యార్థులు

తుర్కపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో జరిగిన గణితం టాలెంట్ టెస్టులో తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు .ఎంపికైన విద్యార్థులు కొంతం మనోజ్ ప్రథమ స్థానం ,ధోనికల లిఖిత్ కుమార్ తృతీయ స్థానంలో నిలిచారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం, గైడ్ టీచర్ షేక్ బికం సాహెబ్ ఉపాధ్యాయులు గీత ,శ్రీనివాస్ జరీనా భానుబేగం , కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత ,సిహెచ్ విజయ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

## చోరీ కేసులో ఇరువురి నిందితుల అరెస్టు

10 తులాల బంగారం స్వాధీనం




**డిండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త,** మూడు సంవత్సరాల క్రితం జరిగిన దొంగతనం కేసును ఛేదించి ఇరువురి నిందితులను అరెస్టు చేసి పది తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సిఐ అందించిన వివరాల ప్రకారం డిండి మండలం వీరబోయినపల్లి గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం జరిగిన 10.5 తులాల బంగారం చోరీకి గురైంది. అయితే వీరబోయినపల్లి గ్రామానికి చెందిన తుమ్మల పద్మ, భర్త వెంకటయ్య, తేది 15022022 న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, బీరువాలో ఉన్న 10.5 తులాల బంగారాన్ని దొంగిలించినట్లు తెలిపారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల మధ్య అంతర్గత తగాదాలు కొనసాగు తుండటంతో, కుటుంబ సభ్యులే బంగారం తీసి ఉండవచ్చని భావించి గ్రామ పంచాయతీ నిర్వహించగా, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయలేదు. అయితే తిరిగి తేది 16122025 న వీరబోయినపల్లి గ్రామంలోనే అదే బాధితురాలి ఇంట్లోకి నిందితుడు జంగ పరశురాములు మరోసారి దొంగతనం చేయడానికి ప్రయత్నించగా, కుటుంబ సభ్యులు అతడిని గమనించి గుర్తుపట్టారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన బంగారం దొంగతనానికి కూడా ఇతడే కారణమై ఉండవచ్చని అనుమానంతో డిండి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన డిండి పోలీసులు కూపీ లాగితే మొత్తం ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదు మేరకు డిండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, విచారణ చేపట్టగా నిందితులు పైన తెలిపిన నేరాన్ని తామే చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 10 తులాల బంగా రాన్ని స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్కు తరలించినట్లు సిఐ బిసన్న తెలిపారు. నేరస్తులలో జంగా పరశురాములుతో పాటు కేతావత్ నరసింహ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నేరస్తుల వద్ద నుంచి చుట్టూ ఉంగరం – 7 తులాలు 2 గ్రాములు (72 గ్రాములు), రాయి అమర్చిన బంగారు ఉంగరం – అర తులం, బంగారు చైను – అర తులం, సాధారణ బంగారు నాణెం, 2 తులాలు బంగారం, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును సత్వరంగా, సమర్థవం తంగా ఛేదించిన డిండి ఎస్ఐ బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ సైదులు, కానిస్టేబుళ్లు శ్రవణ్, వెంకటేష్లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రాజెక్టులపై అవగాహనలేని సిఎం రేవంత్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**డిండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త,** తెలంగాణ ప్రాజెక్టులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన లేదని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమా రవీంద్ర కుమార్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం డిండి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అంతర్భాగంగా డిండి ఎత్తిపోతల పథకాన్ని సంబంధించి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ యొక్క నాయకత్వంలో 37 వేల కోట్ల రూపాయలతో డిపిఆర్ ప్రతిపాదించి పాలమూరు రంగారెడ్డి తో పాటు అంతర్భాగంగా పనులు చేసి బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే 37 వేల కోట్లకు గాను 27 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హార్స్ పవర్స్ కలిగిన మోటార్లను అదేవిధంగా రిజర్వాయర్ కాలువల నిర్మాణము దాదాపుగా 27000 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశారని, దాదాపు 80 పనులను బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పాలమూరు రంగారెడ్డి పనులను పూర్తి చేశారని రవీంద్ర కుమార్ గుర్తు చేశారు. ఆనాడు కెసిఆర్ కృష్ణానది జలాలను



అత్యంత వెనుకబడి ఉన్న ఉమ్మడి మహబూబ్ నగర్ నల్గొండ రంగారెడ్డి కృష్ణా నది బేసిన్లో ఉన్న జిల్లాలకు సాగునీరు త్రాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి పథకాన్ని ప్రారంభం చేయడం జరిగిందన్నారు. కృష్ణా నది జలాలు మన యొక్క వాటాకు లోబడి చిన్న నీటిపారుదల చెరువులు కుంటలు 45 టీఎంసీల నీరు అదేవిధంగా గోదావరి నీళ్లను పట్టిసీమకు డైవర్ట్ చేయడం వల్ల కృష్ణా నది నుంచి 45 టీఎంసీలు అదనం మొత్తం 90 టీఎంసీలతో డిపిఆర్ ప్రతిపాదించి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే 27 వేల కోట్లను ఖర్చు చేసిందని, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నీటిపారుదల శాఖ మంత్రి మాకు 45 టీఎంసీలు సరిపోతాయని కేంద్రానికి లెటర్ పంపడం పట్ల ఇప్పుడున్న ముఖ్యమంత్రి అవగాహన లేమి వల్ల ఈ మూడు జిల్లాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను, రషీద్ ఈశ్వరయ్య, తిరుపతయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 30



నార్కెట్పల్లి మండలంలో షాపల్లి గ్రామంలో అత్యంత ప్రాచీనమైన ప్రాశస్త్యం కలిగిన స్వయంభు శ్రీ శ్రీ కమలాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలకు హాజరై స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆలయ అర్చకులు మరియు కమిటీ సభ్యులు మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు ఆహ్వాన పత్రికను అందజేశారు. షాపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం అత్యంత మహిమాన్వితమైనదని, ప్రతి శుక్రవారం నిర్వహించే అభిషేక కార్యక్రమాల అనంతరం అందించే గరుడ ముద్దను సేవించిన వారికి సంతాన భాగ్యం, కళ్యాణభాగ్యం, కలుగుతుందని ఆలయ అర్చకులు వివరించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు పూర్తి కృషి చేస్తానని, ఉత్సవాలకు భక్తుల అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కారంపొడి లక్ష్మీనరసింహచార్యులు, మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్. చిన్న తుమ్మలగూడెం మాజీ సర్పంచ్ రాజు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు.....

.... ఎస్ ఐ ముత్యాల రామ్మూర్తి

**చింతపల్లి డిసెంబరు 30 ప్రభాత వార్త:** మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తి హెచ్చరించారు. మండలంలో మైనర్ విద్యార్థులు వాహనాలు నడుపు తున్నారన్న సమాచారంతో మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. వాహనాలు నడుపుతున్న 11 మంది మైనర్లను గుర్తించి వాహనాలను సీజ్ చేసారు. చింతపల్లిమండల కేంద్రంలో 6, మాల్ లో 5 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారితో పాటు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామూర్తి మాట్లాడుతూ... పిల్లల మీద ప్రేమ ఉంటే వారికి వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు. ప్రేమ, గారాబం కంటే ప్రాణాలు ఎక్కువనే విషయం తల్లిదండ్రులు గుర్తించాలని హితవు పలికారు. చిన్నపిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని చెప్పారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమన్నారు. ప్రమాదాల నివారణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని, వాహనదారులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించవద్దని అన్నారు. సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు, సురక్షితమైన డ్రైవింగ్ గురించి తగు జాగ్రత్తలు తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీటు బెల్టులు తప్పనిసరిగా ధరించాలని, అతివేగంగా వాహనాలను నడపరాదని, మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. మైనర్లు వాహనం నడిపినా, మైనర్లకు వాహనం ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 62887 మంది రైతుల నుండి 3 లక్షల 27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



**సూర్యాపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం సేకరణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో 62887 మంది రైతుల నుండి 3 లక్షల 27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 2025 26 ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణకు గాను సూర్యపేట జిల్లా వ్యాప్తంగా ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ,మెప్మా, ఏఫ్ పీఓల ఆధ్వర్యంలో 348 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని , జిల్లా వ్యాప్తంగా 62,887 మందిరైతుల ద్వారా 2 లక్షల 27,320.560 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, లక్ష 258.720 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం కలిపి మూడు లక్షల 27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఇందుకుగాను రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కింద 782.59 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని, అలాగే బోనస్ కింద మరో 113.65 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసినందుకు గాను ఆయన సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది,ఎస్ హెచ్ జి,మెప్మా ,పి ఏ సి ఎస్ సిబ్బందిని అభినందించారు.

## పట్టా పాసు పుస్తకాలు ఎప్పుడో

**భూభారతిలో తీరని అన్నదాతల సమస్యలు**

**ఆరు నెలలుగా తప్పని ఎదురుచూపులు**

**పాసు పుస్తకాలు ఉంటేనే రుణాలంటున్న బ్యాంకరు**

**_యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి భూ పరిపాలనా వ్యవస్థ రైతులకు సులభ సేవలు అందించాల్సిన బదులు, ప్రస్తుతం అన్నదాతల జీవితాల్లో కొత్త సమస్యలను సృష్టిస్తోంది. భూములు తమ ఆధీనంలో ఉన్నా పట్టా పాసు పుస్తకాలు జారీ కాకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు.పేర్ల మార్పు, భూమి విభజన, వారసత్వ హక్కుల నమోదు, రికార్డుల సవరణ కోసం దరఖాస్తులు చేసుకున్న రైతులు గత ఆరు నెలలుగా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. సాఫ్ట్‌వేర్ సమస్యసర్వర్ డౌన్ డేటా అప్‌డేట్ కాలేదు" అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 1150 రెవెన్యూ గ్రామాల్లో గత కొన్ని నెలలుగా పట్టాల మార్పిడి చేసుకున్న రైతులకు పట్టాదారి పాస్ పుస్తకాలు అందకుండా పోవడంతో నిత్యం పోస్ట్ ఆఫీస్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరికెలా తిరుగుతూనే ఉన్నారు.

**క్షేత్రస్థాయిలో అవస్థలు..**

.భూభారతి లక్ష్యం భూ రికార్డులను పారదర్శకంగా మార్చడం, రైతులకు తక్షణ సేవలు అందించడమే అయినప్పటికీ, క్షేత్రస్థాయిలోపాత ధరణి డేటా పూర్తిగా మైగ్రేట్ కాకపోవడం రెవెన్యూ , రిజిస్ట్రేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంసిబ్బంది కొరత, సాంకేతిక అవగాహన లోపంవంటి కారణాలతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉండిపోయాయి.సాగు సీజన్‌కు రుణాల అడ్డంకిఇదిలా ఉండగా, బ్యాంకులు మాత్రం పట్టా పాసు పుస్తకాలు లేకపోతే రుణాలు ఇవ్వలేం" అంటూ స్పష్టంగా చెబుతున్నాయి. పంట రుణాలు, రైతు క్రెడిట్ న్కార్డులు, పునరుద్ధరణ రుణాలు అన్నీ పాసు పుస్తకాల ఆధారంగానే మంజూరు చేస్తామని బ్యాంకర్లు తేల్చిచెబుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.సాగు సీజన్ సమీపిస్తున్నా పెట్టుబడులు అందక, చాలామంది రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది రైతులను మరింత అప్పుల ఊబిలోకి నెట్టే ప్రమాదం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**పరిష్కారం ఎక్కి?**

..రెవెన్యూ వర్గాల సమాచారం ప్రకారం, భూభారతి సాఫ్ట్‌వేర్‌లోని సాంకేతిక లోపాలు త్వరలో పరిష్కరిస్తామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం స్పష్టమైన టైమ్‌లైన్ లేకపోవడం రైతుల్లో అనుమానాలను పెంచుతోంది.పట్టా పాసు పుస్తకాల జారీకి ఖచ్చితమైన గడువు ప్రకటించాలని,పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక రెవెన్యూ డ్రైవ్ చేపట్టాలని,పాసు పుస్తకాలు వచ్చే వరకు తాత్కాలిక ధ్రువీకరణ ఆధారంగా బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ఆదేశించాలని,భూభారతి అమలుపై సమీక్ష చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.సమస్యలను పరిష్కరించకపోతే మండల, జిల్లా స్థాయిలో ధర్నాలు, కార్యాలయాల ముట్టడి, రైతు ఉద్యమాలు చేపడతామని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.భూమి ఉన్నా హక్కులు లేని పరిస్థితిలో రైతులను నిలబెట్టిన భూభారతి వ్యవస్థ రైతులకు భరోసా ఇవ్వాల్సిన సాధనంగా మారాల్సిన అవసరం ఉందని, లేకపోతే ఇది మరో వివాదాస్పద పథకంగా మిగిలిపోతుందని అన్నదాతలు స్పష్టం చేస్తున్నారు.

## టైర్ల కంపెనీలు మూసివేయాలి

**బొమ్మలరామారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

:మండలంలోని రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మూడు టైర్ల కంపెనీలను మూసివేయాలని బొమ్మల రామారం గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాజతివిక్రమ్, ఎస్సై శ్రీశైలం లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. రంగాపూర్ గ్రామ పరిధిలోని ఉన్నటువంటి మూడు టైర్ల కంపెనీల వల్ల బొమ్మలరామారం తోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కంపెనీల నుండి వెలువడే వ్యర్థ కలుషియం వల్ల దుర్వాసనతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. ఈ సమస్యను వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కంపెనీలపై చట్టపైన చర్యలు తీసుకొని మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజైష్,సింగిల్ విండో చైర్మన్ గూదె బాలనరసింహ,ఉప సర్పంచ్ ఎల్లబోయిన జంగయ్య, ఆలయ కమిటీ చైర్మన్ పండుగ రాజు , బొమ్మల రామారం మాజీ యంపిటిసి మైలారం రామకృష్ణ ,యూత్ నాయకులు ఎల్లబోయిన విశ్వనాథ్, దంతపల్లి వంశి రెడ్డి, ఎల్లబోయిన హరిబాబు, బండి నవీన్ గౌడ్, పండుగ రామకృష్ణ,జూపల్లి బాలరాజ్ ,సాదుల ప్రవీణ్,కె.ఉపేందర్ ,రాసాల బాలరాజు, ఉట్ల నరసింహ తో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు, యువజన సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో షూ పంపిణీ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**గుండాల డిసెంబర్ 30 ప్రభాతవార్త ;**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకునల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న షూలను పంపిణీ చేశారు.తన కూతురు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు షూలు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమంలో భాగంగా గుండాల ఆదర్శ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు షూలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో పాటు నిరంతర కృషి చేయాలని సూచించారు. ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యనే భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాము, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అగ్గి రాములు, ఉప సర్పంచ్ పందుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజిత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు





**భువనగిరి రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి దేవాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం అంగరంగ వైభవంగా ఏకాదశి ఉత్సవాలు ప్రారంభించారు. పది రోజులపాటు నిర్వహిస్తున్న ఉత్సవాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ట్రస్టు సభ్యులు స్వాగతం పలికి ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించిన అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, వైకుంఠంలో ఉన్నట్లు అనిపించేలా అద్భుత ఏర్పాట్లు చేశారని ఆలయ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏకాదశి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

## సర్పంచ్ వెంకట్ రెడ్డిని అభినందించిన ఎంపీ

**మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

భారీ మెజారిటీ తో గెలిచిన మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ సర్పంచ్ బెడుదూరి వెంకట్ రెడ్డిని మంగళవారం నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. తుంగపహాడ్ గ్రామ పంచాయతీ కి అదనపు నిధులు కేటాయిస్తామన్నారు. ు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కోటి వైభవం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. తెల్లవారుజాము నుంచే వేలాదిగా భక్తులు ఆలయాల వద్దకు చేరుకుని స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. హరినామ సంకీర్తనలతో, భజనలతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి.జిల్లాలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు.

**కలియుగ వైకుంఠపురి స్వర్ణగిరి**

అంబరాన్నంటిన వైకుంఠ ఏకాదశి మహోత్సవాలుప్రముఖ వైష్ణవ క్షేత్రంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠపురి స్వర్ణగిరిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు భక్తుల హృదయాలను పరవశింపజేశాయి. మంగళవారం తెల్లవారుజామున 3.00 గంటలకు సుప్రభాత సేవతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నిద్ర మేల్కొలిపి, నిత్యారాధనలు ఎంభక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై వేంచేపు చేసి ఆలయ ప్రదక్షిణగా తీసుకువచ్చి, ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) వద్ద కొలువుదీర్చారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు శ్మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం వైకుంఠ ద్వారం ద్వారా భక్తులను దర్శనానికి అనుమతించగా, వేలాదిమంది భక్తులు క్రమబద్ధంగా ప్రవేశించి శ్రీ స్వామివారిని దర్శించుకొని తరించారు.విశేష పుష్పాలంకరణ, విద్యుత్ దీపాల కాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయిన స్వర్ణగిరి క్షేత్రం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి దివ్య దర్శనంతో లక్షలాది భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగి తేలారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఏర్పాట్లు, శాంతి భద్రతలు, సేవా కార్యక్రమాలు ప్రశంసనీయంగా ఉన్నాయని భక్తులు అభిప్రాయపడ్డారు.



## వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి ఎంఙతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో నిర్వహించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టీఈపోల్ పోర్టల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు.అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా, పోలింగ్ కేంద్రాల ఆధారంగా రూపొందించిన ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్లు తమ లాగిన్ వివరాలతో ప్రవేశించి, ఆయా మున్సిపాలిటీలకు

## కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

మాడుగులపల్లి, డిసెంబర్ 30ప్రభాత వార్త

కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో, మంగళవారం మండలంలోని ధర్మాపురం గ్రామంలో, నల్లగొండ ఎం పి కుందూరు రఘువీర్ రెడ్డి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించగా, ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు లో, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ సౌమ్యశ్రీ, డాక్టర్ ఇమ్మనియెల్, డాక్టర్ రోహిత్, డాక్టర్ నీతిషా, డాక్టర్ యాదయ్య, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది పాల్గొని,పరిసర గ్రామాల నుంచి వచ్చిన దాదాపు 5 వందల మందికి, బి పి,షుగర్, కంటి,చెవి, మహిళలో వ్యక్తి గత సమస్యలపై, వృద్ధులకు, సంబందించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా, కంటి అద్దాలు, మందులు అందచేసినట్లు, క్యాంపు నిర్వాహకులు,మథర్ థెరిస్సా, దీప్తి నర్సింగ్ కళాశాలల అధినేత, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

# చిత్త శుద్ధితో యువత లక్ష్యాన్ని చేరుకోవాలి



ధర్మసాగర్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త )

:చిత్త శుద్ధితో యువతలక్ష్యాన్ని చేరుకోవాలని,యువత పై దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్,ఎస్సై దిలీప్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ధర్మసాగర్,వేలేర్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను మేరా యువభారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశం అనుసారంగా ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన విజేతలకు ఎస్సై దిలీప్, ఎంపిడిఓ అనిల్ కుమార్ వారి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గం వైపుగా పయనించాలని కోరారు.ఒక గమ్యం లక్ష్యం వైపు దూసుకెళ్లాలని,ఆటల్లో గెలుపు ఓటమిలో సహజం కానీ ఆటను ఒక స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. జిల్లా, రాష్ట్ర, దేశ అంతర్జాతీయ స్థాయిల్లో ఆటల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా సమాజంలో గౌరవంగా జీవించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మేర యువ భారత్ వాలంటీర్ మండ రాజేష్,ఇనసంపల్లి రమేష్,పిడి శ్రీనాథ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు ప్రభాకర్, భాస్కర్,గణేష్, వేణు, గోపాలకృష్ణ, బాబురావు,మంజుల,రవళి,యూత్ సభ్యులు,వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



చెందిన ఓటర్లను సంబంధిత వార్డులకు మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ కూడా సమగ్రంగా చేపట్టాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే, సంబంధిత నోడల్ అధికారుల ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎం పి మాట్లాడుతూ ఈ లాంటి ఉచిత మెగా హెల్త్ క్యాంపు లు నిర్వహించి పేదలకు పరీక్షలు నిర్వహించడం అభినందనియమని. ఇలాంటి క్యాంపుల నిర్వహన వలన పట్టణాలకు రాలేని వృద్ధులు, వికలాంగులకు ఎంతగానో దోహదం చేస్తుందని మాట్లాడారు. కార్యక్రమం లో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ లు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి

డిసెంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మంగళవారం హన్మకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు. మహాసభ దీక్షి త్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించకపోవడంతో విద్యార్థులంతా అర్ధాకలితో చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేసిందని, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయకుండా విద్యార్థులను మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ లాంటి వివిధ ఎంట్రెన్స్ పరీక్షలకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ క్లాసులు బోధించాలని, ల్యాబ్ ,లైబ్రరీ , కంప్యూటర్ లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ఇంటర్ డిగ్రీ చదువుతున్న బాలురందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు బి.అజయ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకుని శాస్త్రీయ విద్య సాధన కోసం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వంశీ, కార్తీక్ లు ప్రసంగించారు.అనంతరం పి.డి.ఎస్.యు. హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా దీక్షి త్, ఉపాధ్యక్షులుగా అజయ్, ప్రధాన కార్యదర్శిగా చరణ్, సహాయ కార్యదర్శిగా డి.అర్పన, కోశాధికారిగా శివ, సభ్యులుగా ఎ. చరణ్, సిద్దు, రాహుల్, భూక్య వీరన్న, చైతన్య, లవ కుమార్, రితీష్, అఖిల్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహాసభ పలు తీర్మానాలు ఆమోదించడం జరిగింది.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్30



ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిడమనూరు మండలంలోని పలు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయంలో తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయంలో అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రతాపురం మత్స్యగిరి స్వామి హేమంత్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిడమనూరు రామాలయంలో, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

కాజీపేట్ డిసెంబర్30(ప్రభాతవార్త)




కాజీపేట్ మండలంలోని పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్,బౌసింగ్, సుంచు.రవీందర్,(దళిత భవన ఫ్రంట్)పుట్ట. రవి(ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీసభ్యులు)ఎం. ఈ. ఓ,.మనోజ్,కార్పొరేటర్, అబూబకర్,సింగారు.రవి ప్రకాష్,హెడ్మాస్టర్,కాజీపేట,ఎస్సై.కాజీపేట్, వారు మాట్లాడుతూపౌర హక్కుల అవగాహన అంటే జాతి, మతం,లింగం,ప్రాంతం వంటి భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి లభించే ప్రాథమిక స్వేచ్ఛలు, సమాన అవకాశాలను గురించి ఇందులో ఓటు హక్కు,వాక్ స్వాతంత్రం,సమాన పని,విద్య,న్యాయం పొందే హక్కు,వివక్షకు వ్యతిరేకంగా రక్షణ వంటివి ముఖ్యమైనవి,వీటిని రక్షి ంచుకోవడానికి,రాజ్యాంగం,చట్టాలు ఉన్నాయని ఈ హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం,వాటిని కాపాడటం పౌర సమాజం యొక్క బాధ్యత.ప్రభుత్వాలు, ఇతర వ్యక్తుల జోక్యం లేకుండా పౌరులు తమ జీవితాలను స్వేచ్ఛగా జీవించడానికి, సామాజిక, రాజకీయ జీవితంలో పాల్గొనడానికి వీలు కల్పించే హక్కులే పౌర హక్కులు.వీటిని ప్రాథమిక హక్కులు అని కూడా అంటారు, ఇవి భారత రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి.ముఖ్యమైన పౌర హక్కులు:సమానత్వపు హక్కు కుల, మత, లింగ, జాతి ఆధారంగా వివక్ష చూపకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడం (అధికరణ 14 18).వాక్ స్వాతంత్ర్యపు హక్కు భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడం, పత్రికా స్వాతంత్రం.జీవించే హక్కు గౌరవప్రదంగా జీవించే హక్కు, ఇది అన్నిటికంటే ప్రాథమికమైనది.విద్య హక్కు ప్రతి పౌరుడికి విద్య పొందే హక్కు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో పాల్గొనడానికి, తమ నాయకులను ఎన్నుకోవడానికి అవకాశంపౌర హక్కుల దినోత్సవాలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ హక్కుల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య

.ప్రభాతవార్త సుబేదారి

:వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార ప్రవేశం చేసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వీరికి వేద పండితులు వేద ఆశీర్వదం అందించగా.. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వైకుంఠనాథుడిని ఎంపీ డా.కడియం కావ్య వేడుకున్నారు.